
శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

# శ్రమతో సేవ – సేవతో కైవల్యం మాసపత్రిక


వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్

ఎడిటర్: గొర్తి సాయి సుబ్రహ్మణ్యం

**నేపథ్యం: నిత్య సత్యులు**

సంపుటి: 03 | సంచిక : 07 | 12-Dec-2019


శ్రీ సుబ్బరామయ్య సార్ జీవిత విధానం ద్వారా బోధించిన "శ్రమతో సేవ – సేవతో కైవల్యం" ను అనుసరించి మా జన్మలు ధన్యము గావించుటకు ఈ మాసపత్రికను ప్రారంభిస్తున్నాము. శ్రీ సుబ్బరామయ్య సార్ మనకందించిన అనుభవాలను, సాంగత్య స్మృతులను, సార్ ఆచరించి వాచా బోధించిన అమూల్య విషయాలను స్మరించుకొనుటకు, మహాత్ములు బోధించిన సత్సంగ, సద్గ్రంధ పఠనలకు ప్రేరణగా ఈ మా చిన్న సేవ.

**శ్రీ సుబ్బరామయ్య సార్ ప్రవచనం**

మన శారీరక సేవతో సద్గురువు చాలా సంతోషిస్తాడని , అలా చేసిన తర్వాతనే స్వామి కృప మనం పొందగలమని సార్ ఎన్నో సంఘటనలను వివరించారు.

http://saimastersevatrust.org/Speeches/GuruPoornima_BMatam_ServiceToOthers_AloneIsCounted.mp3

**యసత్యేన జగత్సత్యం యత్ప్రకాసేన భాతియత్ | యదానందేన నందంతి తస్మై శ్రీ గురవే నమః**

## నిత్యసత్యులు

శ్రీ మాస్టారు ఏది నిజం లో సత్యం అని దేనిని అంటారు? అని అడుగుతూ దానికి వివరణగా మన దృక్పథాన్ని అనుసరించి సత్యము అయ్యేవి కొన్ని అనీ, మన దృక్పథంతో సంబంధం లేకుండా ఇంద్రియానుభవానికి, మన ఉనికికి కుడా ఆధారమై ఉన్న సత్యమే


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

అంతటా అన్నింటిగా ఉన్న చైతన్యము అని తెలుపుతారు. **సత్యమైనది మార్పు లేక ఎప్పుడు అంతట ఉంటుందని, దానినే నిత్యము (ఎల్లప్పుడూ ఉండేది )** అని వివరిస్తారు. అయితే మార్పుతో కూడిన దేహము,మనస్సు మరియు ఇంద్రియానుభవాన్ని అంటిపెట్టుకుని (నీటిని కాక అల ను గుర్తించడం లాగా) వేరు భావాన్ని మాత్రమే గుర్తిస్తూన్నంత వరకు మనకు ఆ సత్యమైన చైతన్యస్థితి అనుభవం కాదని, తద్విపర్యంగా సాధన ద్వారా గురు కృప తో అనుభవం చేసుకుంటే నిత్యతను పొందుతామని చెబుతారు.

మరి సత్యాన్ని గుర్తించడానికి మార్గం చెబుతూ "ఏపనైనా మరల మరల చేస్తే ఆ పని, ఈ అభ్యాసం బల పడినట్లు", పుణ్యము,సత్కర్మ ద్వారా "నీవు ఇతరులు నీకు ఏమి చేయాలి అనుకుంటావో అది ఇతరులకు చేయి, ఏది చేయకూడదు అనుకుంటావో చేయకు" అనే ధర్మము ద్వారా సత్యాన్ని గుర్తించే ఎరుక కలుగుతుందని చెబుతారు. **"సత్యం పట్ల గుర్తుతో చేసేదే ధర్మం"** అన్నది సూత్రం గుర్తించేలా శ్రీ సార్ **"ధర్మం పాటిస్తూ ఉంటే సత్యం వస్తుంది"** అని చెప్పారు. ఇట్టి ప్రయత్నానికి వచ్చే విఘాతాలుగా ఇంద్రియ చాపల్యాలు, సాటివారి పై


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

మనకు గల భావాలు చెబుతూ, వానిని తొలగించుకొనుటకు శ్రీ మాస్టారు సత్సంగాన్ని సూచిస్తారు. సత్సంగం ద్వారా మనలోని, సాటివారి లోని లోపాల్ని క్రమంగా అధిగమిస్తూ సత్యాన్ని గుర్తించేమార్గంలో, ధర్మాచరణ సహజ సిద్ధం అయ్యే మార్గంలో నడవ వచ్చును అని సూచిస్తారు.

సత్యం పై, నిత్యాసత్యుల నిజతత్వం పై ఎరుక అభ్యాసం చేసే సమయంలో నిర్ణీత స్మరణ నుండి నిరంతర స్మరణ అభ్యాసం చేయమని శ్రీ సార్ చెబుతారు. సత్య దృష్టిలో నిలవలేక పోవటానికి కారణం తగినంత పుణ్యం లేకుండుట అని, తగిన పుణ్యం సమకూడే మార్గం దేవ, ద్విజ, ప్రాజ్ఞ, పూజనం మొదలగు సత్ కర్మలతో మన ఎరుకను వృద్ధి చేసుకునే ప్రయత్నం, సత్యంపై ఎరుకతో జీవించిన వారి నిజతత్వాన్ని, దానికి తగ్గ సంస్కారాలను మనలో వృద్ధి చేసుకునే ప్రయత్నం అవసరమని శ్రీ సార్ చెబుతారు. సత్య దృష్టిలో, గురు స్మరణ తో నిలుస్తున్నామా? లేదా? అన్న ఎరుక తో, దానిని పరీక్షించుకోవడానికి శ్రీ సార్, మాస్టారు చెప్పిన మహా మంత్రాలు : **"మరుపే మరణం"**, **"ధ్యాస లేకుండా గడిపిన**


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

**క్షణాల లోని మనో వికారాలు జన్మ పరంపరలను పేనే తాళ్ళు అని గుర్తించి విషాన్ని త్యజించినట్లు త్యజించు”** మొదలుగునవి.

ఇలాంటి మానసిక అభ్యాసం శ్రద్ధ, పట్టుదలతో కార్యాచరణ లో, విద్యుక్త ధర్మంలో, సాధన లో చేసే వారికి, శ్రీ సార్ భోదామృతంలో వ్రాసినట్లు సత్య రూపుడైన భగవంతుడు, లేదా సద్గురువు “నేను నీతోనే ఉన్నాను. నీవు చేసే పనులన్నీ, ఆలోచనలన్నీ కూడా గమనిస్తూ వానికి ఫలితం కూడా ఇస్తున్నాను.” అన్న గుర్తింపు నిలిచే అనుభవాలను ఇస్తారు అని వ్రాస్తారు. మనం అడుగకనే సత్య, ధర్మ మార్గంలో, ఆనంద మార్గంలో నడిపించటం, తప్పులు సరిదిద్దడం, మన బాధ్యతలు వారివి గా నెరవేర్చటం మొదలగునవి గురుస్తుతిలోని శ్రీ సార్ అనుభవాల రీతి నెరవేరుస్తారు. అలా సద్గురువే మన బాధ్యత వహిస్తున్నారు, అండగా ఉండి నడిపిస్తున్నారు అన్న అనుభవాలు నిరంతరం ఉండడం తో మనకు మనస్సు పొమ్మన్నా వ్యర్థ కాలక్షేపాలకు పోదని, మనం సత్యానికి, ధర్మానికి దూరమయ్యే దుర్గుణాలు నుండి దూరం చేసేందుకు కన్నీటితో వారిని ప్రార్థించి, అర్థించి నశింప చేసుకోగలము అని తెలుపుతారు. నిరంతర స్మరణ వల్ల

నిరవధిక ఆనందం అనుభవమవుతుంది అని శ్రీ సార్ బోధామృతం లో రాస్తారు.

శ్రీసార్ జీవన విధానంలోకూడా ఇదే రీతి, క్రమం గుర్తించవచ్చు.

1. చిన్నప్పటి నుండి ధర్మాచరణ, మానవత్వంతో జీవించటం అలవాటు ఉన్న శ్రీ సార్ కు తగినంత పుణ్యం ధర్మాచరణ వల్ల, సత్య స్వరూపులైన శ్రీ మాస్టార్ పరిచయం కావటం.
2. శ్రీ మాస్టార్ సాంగత్యం పట్ల నిష్కారణంగా ఆకర్షితులై, వారి సన్నిధి సాంగత్యంలో అన్ని రూపాలలోని శ్రీ సాయినాధుని సేవకు తీవ్ర కార్యసాధన లో మునగటం.
3. అట్టి కార్యాచరణకు సంప్రీతులై, నిత్య సత్యులైన బాబా, శ్రీ వెంకయ్యస్వామి రూపంలో వారికి ఆయాసం పోగొట్టడం మొదలగు దివ్య అనుభవాలు ప్రసాదించడం.
4. శ్రీ స్వామి వారి సాంగత్యంలో గడుపుతూ సత్యం పట్ల ఎరుక పెంచుకుంటున్నసార్, ఆ స్మరణతో స్వామి సేవకు ఉద్యుక్తులు కాగా వారికి గొలగమూడి నివాసం అనే నియమం సూచించారు.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

5. మరింతగా నిరంతర స్మరణ అభ్యాసం చేస్తూ జీవించే శ్రీ సార్ కు స్వామి ఎన్నో అనుభవాలను (గురు స్తుతిలో వ్రాసినవి) వారు నిత్యసత్యులు అన్న నిరంతర అనుభవాన్ని, వారి సేవను ప్రసాదించారు.
6. పూర్ణులైన శ్రీ దర్గాస్వామి చెప్పినట్లు "సుబ్బరామయ్య స్వామిలో ఉన్నాడు, స్వామి సుబ్బరామయ్య లో ఉన్నాడు" అన్న స్థితి ప్రసాదించి ఇప్పటికీ ఆశ్రితులకు పలుకుతూ నడిపిస్తున్నారు.

సత్యాన్ని అనుభవగతం చేసుకున్న స్వామి, సాయి మాస్టారు, సార్ వంటి మహాత్ముల జీవనం కూడా, ఆ సత్యాన్ని ఆధారంగా చేసుకుని, ధర్మం ప్రస్ఫుటిస్తూ ఉండడంవల్ల, వారి సాంగత్యం ద్వారా, ధర్మాన్ని గుర్తించి ఆచరించగలము. వారి సన్నిధి, సాంగత్యం, అద్భుతమైన వారి ఆచరణ వల్ల మనకు ధర్మాచరణ చేయగల శక్తి, మార్గదర్శకం లభించి, నిత్య సత్యమైన చైతన్య స్థితి పట్ల గుర్తింపు, ఎరుక కల్గి సత్యాన్ని అనుభవం చేసుకునే మార్గంలో నడవగలుగుతాము అని శ్రీ మాస్టారు, శ్రీ సార్ వంటి వారి జీవితాలు తెలుపుతున్నాయి.

తరువాత వారు భౌతికంగా కనుమరుగైనా, ప్రత్యక్ష సన్నిధి లభించకున్నా సత్యం పై మనస్సు నిలవడంచే, సత్యం పట్ల, నిత్య


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

సత్యులైన మహాత్ముల పట్ల నిరంతర స్మరణ కలిగి, వారి అండ అనుక్షణం అనుభవమవుతూ ఉండటం వల్ల భ్రమర కీటక న్యాయంగా చివరకు మనమే సత్య రూపమౌతాము.

మనను శ్రీ సార్ చెంతకు చేర్చి వారి దివ్య స్థితిని దయతో గుర్తింప చేసి నిత్య సత్యులు అయిన శ్రీ సార్, వారు బోధించి ఆచరింపి చూపిన ధర్మం, సత్య మార్గంలో నడవ గల శక్తిని ఇమ్మని ప్రార్థిస్తూ

\- సాయి

## శ్రీ సుబ్బరామయ్య సార్ లేఖలు

**శ్రీ మాస్టారు సమాధి అనంతరం కూడా నిత్యసత్యులై శ్రీ సార్ ను ఎలా ఆధ్యాత్మికపథం లో నడిపిస్తున్నారో తెలిపే లెటర్**

గొలగమూడి

25-03-1999

పూజ్యులైన శ్రీమతి G. లక్ష్మక్క గారికి పె.సుబ్బరామయ్య

నమస్కారములు.

మీరు వ్రాసిన letter చేరినది. ఎన్నాళ్ళు గా ఉంటున్నారు? ఈ విధంగా నైనా తమరు శ్రీ నాంపల్లిబాబా గారిని దర్శిస్తున్నారు. చాలా

సంతోషం. వేసవి సెలవుల్లోనైనా శ్రీ స్వామి వారి దర్శనానికి ఒకసారి గొలగమూడికి రండి. శ్రీ సాయి మాస్టారు నిలయం చూడవచ్చు. శ్రీ మాస్టర్, శ్రీ సాయి, శ్రీ స్వామి వారి పటాలు పెట్టి అఖండ దీపం ఉంచాము. నిత్యం సాయంత్రం 6.30 నుండి 8.00 వరకు సత్సంగం. చాలా కొద్ది మందితో, ఎవ్వరు రాకుంటే ఇద్దరితో. ఎవ్వరిని పిలవటం లేదు. మిలారేపా చరిత్ర చదువుతున్నాము. అది కాగానే శ్రీ సాయి ప్రభోధామృతం తర్వాత అవధూత భోదామృతం. శ్రీ మాష్టారికి నా మీద ఎంత దయో చూడండి. వారి నిలయాన్ని నిర్మించుకొని నా కోరిక ప్రకారం నా దగ్గరుండి గైడ్ చేస్తున్నారు. కాని నేనే మొద్దుబారి కాలం వృధా చేస్తున్నాను. ఈ మధ్య మూడు రోజులు మూడు సందేశాలిచ్చారు.

**తొలి రోజు – ఇచ్చిన సదవకాశం సద్వినియోగం చేసుకోకుంటే బూడిదై రాలిపోతావు.**

**రెండవ రోజు- మాయ ఎవ్వరిని తనంతట తానుగా అతిక్రమించ నివ్వదు. నీ ప్రత్యేక ప్రయత్నము ద్వారా మాయను అతిక్రమించాలి.**

**3వ సారి - సద్గురువును అక్కిం వెంకటరామిరెడ్డి లాగా వెంబడిస్తే దైవ దర్శనమే గాక భుక్తికి కూడా కొరత లేదు.**

వారు నిత్య సత్యులని తన భక్తుల ఎదుట సర్వత్ర సర్వదా ఉన్నారని, పిలిచి పిలువక ముందే పలుకుతానని పై సందేశాల ద్వారా నిరూపించారు. **వారిని ఏమి కోరకుండా నిరంతరం నాకు తోడుగా ఉండి నన్ను మీ ఇష్ట మొచ్చినట్లు నడపండి. ఏది ముందు కోరాలో ఏది వెనుక కోరాలో తెలియని బుద్ధి హీనుడను అని మాత్రం ప్రార్థన చేస్తున్నాను.**

అక్కయ్యా! ఎంత గొప్ప పుణ్యం చేసినామో గాని మనందరం మాస్టారికి సన్నిహితులము అయినాము. ఇక జన్మకు ఏమి అక్కర లేదు.

**బాబు! ఏ పనైనా సక్రమంగా చేయాలంటే మన చేతిలోని పనిముట్టు IMPLIMENT మంచిదిగా ఉండాలి. అది ఎంత మంచిదైతే మనం పని అంత చక్కగా చేయగల్గుతాము. ఈ శరీరంతో మనం భగవంతునికి సేవ చేసి తరిస్తాము. ఇంజనీరు తన మేధా సంపత్తితో సేవిస్తే కార్మికుడు తన కండ బలంతో సేవిస్తాడు.** ఎక్కువ తక్కువలు లేవు. **గనుక నీవు నీ మెదడుకు మేత బెట్టి చక్కని ఇంజినీరు అయితే నీ ద్వారా దేశము అనబడు దైవ కార్యానికి మంచి సేవ దొరుకుతుంది. గనుక ఇప్పుడు నీవు చేయవలసిన పూజ, ధ్యానం అంతా చదువే.** నీవు ధరించ బోయే

IMPLIMENT పరికరాన్ని బాగా పదును పెట్టుకొని చక్కని IMPLIMENT తయారు చేసుకోవాలి. అది భగవంతుడు మనకు నిర్దేశించిన పని. ఆ పని అత్యంత గొప్పగా నెరవేర్చేటట్లు చేయమని శ్రీ నాంపల్లిబాబాగారిని ప్రార్ధించు. **సత్ పౌరుడిగా నాకిచ్చిన కార్యాన్ని దేవునకు ఎంతో తృప్తి కలిగేటట్లు నెరవేర్చేటట్లు ఆశీర్వదించమని అడుగు. స్వార్ధం నుండి దూరంగా ఉండి ధర్మాన్ని ఆచరిస్తూ లోకంలో పొగడ్తలకు, కీర్తి ప్రతిష్టలకు దూరంగా ఉండే నిగ్రహం ప్రసాదించమని అడుగు. అడగడమే గాక సాధ్యమైనంత వరకు నీ వైపు నుండి హృదయ పూర్వకమైన కృషి చెయ్యి.**

**నీకు ఏ మాత్రం తీరిక ఉన్న నాకు తెలిసిన మాస్టారు అనే పుస్తకం మరల మరల చదివి శత్రు మిత్రుల యెడల సమభావం, మానావమానాలలో సమతుల్యంగా ఎలా ఉండాలో బాగా ఆలోచించి మాష్టారి ఆచరణ ఎలా ఉండేది చూచి నేర్చుకో. చేతికి వచ్చిన ప్రతి పైసాను దుర్వినియోగం చేయకుండా సద్వినియోగం చెయ్యి. శ్రీ బాబాగారి దగ్గరకు పోయినప్పుడల్లా పై ప్రార్థన చెప్పుకొని నిశ్చలంగా బాబా రూపాన్ని ధ్యానిస్తూ వారి సన్నిధిలో సాధ్యమైనంత సేపు ఉండు. వారి సన్నిధిలో**








**మాటలు మాను. అలా చేస్తే వారి సన్నిధి మనకు చక్కగా ఉపయోగ పడుతుంది.**

శ్రీ స్వామి వారి ఆశీస్సులతో

పెసల సుబ్బరామయ్య

*********** సద్గురు దేవా శరణం శరణం ***********

**నిత్య సత్యులైన గురువు అంతటా ఉన్నారు అనేది కనోగోనేది ఎలా ?**

గొలగమూడి

డియర్ సత్యనారాయణ గారు,

మీ ప్రశ్నలాంటి ప్రశ్న నాకు కలగలేదు. అలాంటి కోరికే కలుగలేదు. అమాయకులు నేను బాగా తెలిసినవాడిననుకొంటారు. ఒక్క శ్రీ సాయి, శ్రీ స్వామి, శ్రీ మాష్టారి లాంటి వారే తెలిసినవారు. తక్కిన వారంతా అంటే తక్కిన మహనీయులని తలచకు. శ్రీ రామకృష్ణ పరమహంస, శ్రీ రమణ మహర్షి గారు, శ్రీ స్వామి సమర్థ లాంటి వారు కాదు. నాలాంటి తోక ఆడించే వారు చాలామంది ఉన్నారు. వాళ్లందరమూ అజ్ఞానులమే. నీ ప్రశ్నలకు చెప్పాలంటే ముందు **సాయిని** నేను **అంతటా ఉన్నాడనేది**

అనుభవించి ఉండాలి, ఈ **అనుభవం (1) మానసికంగానూ (2) శారీరకంగానూ ఉంటుంది** అని నేను విన్న దాన్ని బట్టి, చదివిన దాన్ని బట్టి తెలుసుకున్నాను. అసలు మానసికంగా కూడా నేను అనుభవించలేదు కదా! ఇక శారీరకంగా ఏమి అనుభవిస్తాను? నాకు తెలిసినంతవరకు **మీరు థియరీ తెలుసుకోవాలి. థియరీ తెలియాలంటే శ్రీ మాష్టారుగారి రచనలన్నీ క్షుణ్ణంగా ఎక్కడ అడిగినా చెప్పగలిగివుండాలి.** ఒకరడిగితేకాదు. నీ ఆత్మ ప్రశ్నించినపుడు నీకు నీవే సమాధానం చెప్పుకోగలగాలి. **అంటే అంత క్షుణ్ణంగా ఆ రచనలన్నీ వంట పట్టించుకోవాలి.**

(1) ఏది నిజం (2) మతం ఎందుకు (3) పూజ (4) విజ్ఞాన వీచికలు (5) మహనీయుల చరిత్రలు (6) ధ్యానయోగ సర్వస్వము (7) బుద్ధ ధ్యాన హృదయం (8) నాకు తెలిసిన మాష్టారు (9) గురు చరిత్ర వీటి ద్వారా theory తెలుస్తుంది.

ప్రాక్టికల్ కు వస్తే అది పెద్ద విషయం. **థియరీలో నేర్చుకున్న దాన్ని ప్రాక్టికల్ గా అనుభవించాలి. నాకు వెంటనే రిజల్ట్ రాలేదు అంటే రాదు.** శ్రీ

రామకృష్ణ పరమహంస గారికి 12 సంవత్సరముల కాలం పట్టింది.

అంతటికీ కలిపి.

**పై వన్నీ చేయగా ఏమిటంటే జరిగేది : మనసును నిగ్రహించేందుకు సర్వసాధనలూ అని తెలియడం "ఆశపోతే అంతా పోతుండ్లాయ్యా" అంటారు శ్రీ వెంకయ్య స్వామి. ఇష్ట అయిష్టములు నిగ్రహింపబడి మనసు నిగ్రహించబడడమే జరగవలసింది.**

పె.

సుబ్బరామ్మయ్య

*********** సద్గురు దేవా శరణం శరణం ***********

**సత్యం అనుభవ గతం కావటానికి ప్రయత్నం చేస్తున్నారా ? సమాధి స్థితులైన మాష్టారు పటం రూపంలో కూడా నడిపిస్తారు అన్న విశ్వాసం ఉందా ? అని సార్ చురక**

గొలగమూడి

Hello సత్యనారాయణ గారు!

ఏమైనా  చదవటం మొదలు పెట్టావా ? లేక వీళ్లకు తెలియదు, ఏదో కోతలని మానేశావా? **మన sincerity హృదయ పూర్వకమైనదని లెటర్ ద్వారా  కాదు నీ ఆచరణ ద్వారా ఋజువు చేసుకో. ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా ఆ సత్యం తెలుసుకోవాలని ఉందన్నావుగా మరి.** ముందు జాగ్రత్తగా ఏది నిజం, మతం ఎందుకు, విజ్ఞాన వీచికలు, సాయిలీలామృతం, గురుచరిత్ర, శ్రీ స్వామివారి **చరిత్రలు దీక్షగా అర్ధ ఆకలితోనే పారాయణ చేయాలి. దీక్షా కాలంలో ఎవ్వరితోనూ తగాదాలు, జోకులు, సినిమాలు, అమ్మాయిల కబుర్లు పనికి రావు. ఎప్పుడూ అర్ధ కడుపు నిండగానే లేయాలి. నీవు ఆధ్యాత్మిక విద్య కోరుతున్నావు. కనుక విద్యార్థికి చెప్పబడ్డ నియమాలు పాటించాలి.**

**(1) మితాహారం (2) జీర్ణ వస్త్రం (3) కాక దృష్టి (4) బక ధ్యానం**

**ఈ నియమాలు పాటించకుండా నీకు పుస్తకంలో చెప్పబడ్డ సత్యం హృదయగతం కాదు.  దిల్ కే బాత్ కావాలి.  దిమాక్ కే  బాత్ కాదు. నిత్యం నియమం తప్పకుండా పెట్టుకున్న కాలాని కంటే ముందే (ఐదు నిమిషాలు) వచ్చి ప్రశాంత చిత్తముతో మాష్టారి పటం ముందు కూర్చోవాలి.  విశ్వాసంతో వారు తప్పక సందేహనివృత్తి చేసి శుభ్రమార్గాన**

**నడుపుతారనే విశ్వాసముండాలి.** విశ్వాసం లేకుండా సంశయ హృదయుడపై కూర్చున్నా ప్రయోజనం లేదు. ఏకలవ్యుడు కేవలం విశ్వాసం వలననే అర్జునున్ని మించిన విలుకాడయ్యాడు. తన ఎదుట ఉన్నది మట్టి బొమ్మ అని ఎప్పుడూ కలలో కూడా పొరపాటున గూడ అనుకోలేదు. అందుకే శబ్దవేది బాణ ప్రయోగం మంత్రపూర్వకంగా నేర్చుకున్నాడు. **నీకూ అలాంటి విశ్వాసముంటే శ్రీ మాష్టారి పటమే అయన అంతటా ఎలా ఉన్నాడో అనుభవపూర్వకంగా బోధిస్తారు.**

**నీవు విద్యార్థి ధర్మాలు, నియమాలు పాటించకుండా, నిష్ట, సబూరీలు సమర్పించకుండా అంత గొప్ప సత్యం నీకు ప్రాక్టికల్ గా అనుభవం కావాలంటే ఇది తొలి పాఠం. ఈ తొలి పాఠానికే ఎంత త్యాగముండాలో చూడు. నిష్ఠ కుదరాలంటే సబూరి ఉండాలి. సబూరి అంటే ఓర్పు. ఏమిటి ఓర్చుకునేది. నీవు సమర్పించే కాలంలో నీ సొంత పనులు నష్టమౌతాయి. ఈ నష్టాన్ని ఓర్చుకోవాలి. ఇలా భల్లూకపు పట్టుదలతో బ్రహ్మచర్యం కాదు, అష్టవిధ బ్రహ్మచర్యంతో, కఠోర నియమపాలనతో కాక దృష్టితో సాగిచూడు. అంతటా అయన ఎలా ఉన్నారో తెలుపుతారు శ్రీ మాష్టారు.**

పె. సుబ్బరామ్మయ్య

*********** సద్గురు దేవా శరణం శరణం ***********

**నిత్య సత్యులైన మహాత్ములు, గురువులు నిరంతరం మనకు అండగా ఉండి నడిపించాలి అంటే ఏమి కోరవచ్చు? ఎలా ప్రార్థన చేసి వారి సాంగత్యం సన్నిధి అనుభవించవచ్చు సార్ మాటల్లో :**

16-03-1999

Dear Raja, Blessings !

నీవు ఎన్నో పారాయణలు చేస్తావు. అక్కగారి దగ్గర ఎంతో విన్నావు. కానీ ఇంకా చిన్న పిల్లల మనస్తత్వం పోలేదు!

**సద్గురుకు పగ్గాలు అప్పచెప్పడం అంటే ఏమిటి?**

**భగవంతుడు ఎంతో సన్నిహితంగా నిరంతరం మన వైపు చూస్తూ, మన మంచిచెడ్డలు చూస్తూ మనకు మంచినే చేస్తారనే నమ్మకం ఉంచుకోవాలి. ఆయన మన పిలుపుకు పలుకుతారా? అనే సంశయం ఉన్నప్పుడు కోరికలు కోరవచ్చు. ఒక స్థితికి పోయాక అందరిలాగా కోరికలు కోరడం ఆయనకు సంతోషం కలిగించదు. ఇలాంటి జన్మలుఎన్ని రావాలో? వాటన్నింటిలో ఆయన అండ దండలు మనకు ఉండాలి కదా! అలాంటప్పుడు ఆయనకు బాధ కలిగించి మనం ఆయనకు దూరం కాకూడదు. నాకేమీ తెలియదు. నీ ఇష్టం వచ్చినట్టు చెయ్యి. నేను నీ అండన ఉండేటట్లు చేయి ప్రభు. ఏ ఋణానుభంధాలు ఎలా తీరుస్తావో**

**అంతా నీ దయ. నేను నిశ్చలంగా నా సర్వకర్మలు నీ సేవగా భావించి చేసే బుద్ధికుశలత ప్రసాదించు. కర్మసుకౌశలం అంటే ఏమిటో ఎలా ఆచరించాలో నాచేత చేయించు. నన్ను నీ వాడిగా చేసుకొని నిరంతరం నన్ను నీ ప్రక్కన ఉంచుకో. నీవు నా వాడివైతే నాకేమి కావాలి. నాకేమీ అక్కరలేదని హృదయపూర్వకంగా నిరంతరం ప్రార్థించు. కోరికలే మనల్ని ఆయనకు దూరం చేస్తాయి. నిరంతరం గుర్తుంచుకొని జీవిత యాత్ర సాగించు. నీవు నాతో ఏమి చేసుకుంటావో చేసుకో. నేను ఇంద్రియ లోలుడను అని మీకు తెలుసు. ఇలాంటి నన్ను నీ పరికరం గా మార్చుకో. కష్టాలే ముందు రావాలో సుఖాలే అనుభవించాలో ఎప్పుడు ఏది ఎలా జరగాలో నా కేమి తెలుసు. ఓ సర్వజ్ఞ మూర్తి నిరంతరం ఈ లౌకిక చింతల నుండి నన్ను దూరం చేసి పగ్గాలు హృదయ పూర్వకంగా నీ కప్పగించి, నిశ్చింతగా ఏ కోరికలు కోరకుండా జరిగేదంతా చూస్తూ ఉండగలిగే బుద్ధికుశలత ప్రసాదించు ప్రభు. అని మరల మరల ప్రార్థించు. అంతే తప్ప నాకు ఇది కావాలి అన్నా మంటే మనం ఆయనకు దూరం అవుతున్నానని గుర్తుంచుకో.**

నేనెప్పుడూ మాస్టర్ తో ఫోటో తీసుకోలేదు. ఒకసారి మాస్టారు ఫోటో తీయించుకుంటావా? అని అడిగారు. అందరు వెళ్ళమన్నారు. నేనేమో పలకలేదు. కావాలంటే వచ్చి తీయించుకో! అన్నారు. అందరు నన్ను


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

వారి దగ్గరకు సెట్టి ఫోటో తీశారు. అది రాలేదు. తీయించుకుంటావా అని మాస్టారు అడుగుతున్నారు. తీయించు కొందువురా అని అనలేదు కదా! నేను ఎందుకు వెళ్ళాలి. నేను పోలేదు. అందరూ తోసారు. అది రాలేదు. వారికి ఇష్టం ఉంటే పిలుస్తారు కదా! మనకి ఇష్టాయిష్టాలు లేకుండా ఉండగలగటమే సాధన. ఆశ పోతే అంతా పోతుండ్లయ్యా అన్నారు శ్రీ స్వామి. ఆశ అంటే ఇష్టమే. ఇష్టాయిష్టాల నుండి బయటపడడమే సాధన. **సాధన అంటే నైవేద్యాలు, కర్పూర హారతులు, పూలమాలలు కాదు. నిజమైన సాధకుడుగా నిలవాలని శ్రీస్వామి వారి కోరిక. అంతేకాని కష్ట సుఖాలకు బెంబేలెత్తే బేలవు కాకూడదు. పదిమందికి నీడనిచ్చే వృక్షంగా మనం రూపుదాల్చాలి, అంతే కానీ పది మందిని ఆశించేవారము కాకూడదు. మరలా మరలా శ్రీ మాస్టారు రచనలు చదువు పారాయణలు అని తొందరపడవద్దు. సత్యం హృదయగతం చేయమని శ్రీ మాస్టార్ని ప్రార్థించు. ఆయన నిత్య సత్యుడై నిరంతరం మనను కనిపెట్టి నడుపుతూ సరైన సమాధానమిచ్చేందుకు రెడీగా ఉన్నారు. ఆ అసమాన సద్గురు మూర్తి ఆదేశాలను స్వీకరించి నడచుకునేటట్లు మన బుద్ధిని మలచమని ప్రార్థించు.**

ఆశీసులతో

పె. సుబ్బరామయ్య

**భగవాన్ చరమ సందేశం, శ్రీ మాష్టారి సందేశం, శ్రీ సార్ సందేశాల మిళితం**

**: Live in the Present, సర్వస్య శరణాగతి చేసి కుర్చోవలసిందే.**

**(ఎప్పటికైనా, ఎప్పుడైనా !)**

**<u>రమణస్థాస్ పత్రిక నుండి:</u>**

**శ్రీ రమణ చరమోపదేశం శ్రీదేవ రాజ మొదలియార్**

“నా శయ్యరేన్, ఇల్లే,

నీ“సరెండర్”

పణ్ణివట్టు సుమ్మా ఇరుక్క

వేండియదు దానే”

**<u>తాత్పర్యము:</u> నేను చేస్తాను, చెయ్యను. ఇది నీకు సంబంధించినది కాదు. నీవు చేయవలసినదల్లా “శరణాగతి” – ఇది అని అది అని తలచకుండా మౌనంగా ఉండటమే”.**

భగవాన్ దేహారోగ్యం బాగుండలేదని విని 1947 ఏప్రియల్ లో ఆశ్రమానికి వచ్చాను అప్పుడు నాకు భగవాన్ పరిపూర్ణ శరణాగతి మార్గాన్ని ఉపదేశించారు. అదే భగవాన్ నుండి అందిన చరమోపదేశం! అందుచేత

అది నాకు అత్యంత విలువైనది. **నాకే కాదు, భక్తులందరూ హృదయంలో భద్రపరచుకోవలసిన దివ్యోపదేశమది**!

అప్పుడు నేను మానసికంగా బాగా కృంగిపోయాను. ఇక భగవాన్ దేహం ఎట్లాగూ ఎక్కువ కాలం నిలువదు. భగవాన్నాకు చేయవలసిన సహాయాన్ని చేయటం లేదు. నా పాటుకు నన్ను వదిలివేసారు.

"వీడెన్నటికీ బాగుపడే రకం కాదు" అని తలచి విసుగు చెంది వుంటారు. భగవానే నన్ను వదిలేస్తే ఇక నాకు ఎవరు దిక్కు ? **ఎవరు రక్షకుడు ?** ఈ మానసిక స్థితిలో మే 17 న సాయంత్రం 3 గంటలకు నేను భగవాన్ ని సమీపించి "**భగవాన్, నా మనోస్థితి అంతా మీ పాదాలముందు వెళ్ళబోసుకోవాలని ఉంది. అది నా మాటల్లో వెల్లడించ లేను**. అందుచేత శివ ప్రకాశం పిళ్ళై వ్రాసినవి తమపై మూడు పాటలు పాడతాను, అవి నా మనోస్థితి ని చక్కగా వెల్లడిస్తాయి. కనుక భగవాన్ దయతో శ్రద్ధ గా వినాలని ప్రార్థిస్తున్నాను" అని అన్నాను.

ఆ మూడు పాటలు పాడాను. ఆ పాటల సారాంశం ఇది.

**"భగవాన్ మీరిట్లా బోధించారు –**

**"మనుష్యులు శతకోటి ప్లానులు వేస్తూ వుంటారు అవి స్వయంగా ఫలించవు. దేవుని అనుగ్రహం చేతనే ఫలిస్తాయి. కనుక ఉత్తమ భక్తుడు అసలు ప్లానులు వేయడు"** అని ఈ మహోర్ధం నా హృదయగతం కాలేదు. **తిరుగుబోతైన నా మనస్సును అదుపు చేయలేకపోతున్నాను.** "ఓ భగవాన్! అసాధారణమైన ఓ మహా గురూ, **నీవు బోధించిన మహోన్నతమైన మార్గాన్ని అనుసరించలేక పోతున్నాను.** ఈ ప్రపంచ సంబంధమైన పాశాలను కోసి వేయలేకపోతున్నాను. **ఈ లాలసత నుండి నేను విడివడలేక పోతున్నాను.** నశించే ఈ దేహం నేను కాదని మానసికంగా నేను గుర్తించేట్టు చేయగలిగారు మీరు. కాని ఈ సత్యం దర్శనం అయ్యేట్టు అనుగ్రహించలేదు! మీరు.

"కరుణాపూర్ణుడైన గురువు దాసుని దోషాలను చపల చిత్తాన్ని తుడిచివేసి అతన్ని సత్యంలో స్థిరపరుస్తాడు. ఇంతేగాని చక్కదిద్దడానికి వీల్లేని మూర్ఖుడని తలచి అతని పాటుకు అతణ్ణి వదిలి వేయడు".

"భగవాన్! గురుదేవుడా! నీవు ఇట్లాగ ఉపేక్ష చేస్తుంటే, ఈ దీనుడు చిత్తం వచ్చిన రీతిలో పరుగెత్తుతాడు. ఇది న్యాయమా? నేను

ఎట్లా రక్షించబడతాను? ఇక రక్షకుడెవరు? నేను దుర్బలుణ్ణి. అందుచేత నన్ను నేను నిగ్రహించుకోలేక పోతున్నాను.

ఓ ప్రభూ, గురుదేవుడా! నన్ను ఉద్ధరించవా ? ఈ జన్మలోకాని, వచ్చే జన్మలో కాని నీవు తప్ప నాకు గతెవ్వరు? సహాయకులెవ్వరు? నన్ను ఏమి చేయదలచుకొన్నావు? నీ నిజమైన వినోదం ఏమిటి ? ఇట్లా హింస పడుతుంటే చూడటమా ? లేక నన్ను రక్షించటమా? ఇది నాకు చాలా క్రూరమైన క్రీడగా కనపడుతోంది. ఓ నా గురుమూర్తీ ఇది నీకు న్యాయం కాదు."

ఇట్లా నా ఆవేదనాగ్ని తో నిండిన నా ప్రార్ధన ముగిసింది. **భగవాన్ గంభీరులై రెండు మూడు నిముషాలు ఉండి, అవధి లేని అనుగ్రహంతో ఇట్లా అనుగ్రహించారు.**

**"నాన్నయ్యరేస్, ఇల్లే నీ "సరెండర్"**

**పణ్ణిపట్టు సుమ్మా**

**ఇరుక్కవేండియమ నానే"**

**దీనికి తెలుగు తాత్పర్యము :**

**నేను చేస్తాను, చెయ్యను. ఇది నీకు సంబంధించినది కాదు. నీవు చేయవలసినదల్లా, శరణాగతి. ఇది, అది అని తలచకుండా మౌనంగా ఉండటమే!**

భగవాన్ తమిళం లో చెప్పినప్పుడు "సరెండర్" అనే ఆంగ్లపదం ఉద్గతమైంది. ఇది ఒక విశేషం ! ఇంతే కాకుండా మరో ముఖ్య విషయమేమంటే భగవాన్ తమను "నేను" అంటూ ఉత్తమ పురుషలో పేర్కొని కర్తవ్యాన్ని తమపై నిలుపు కోవటం. ఇంతకంటే అభయం ఏమి కావాలి ? ఇంతకంటే మరే విధంగా అభయం తెలియజేయగలరు? ఇట్లా భగవాన్ ఉన్నతోన్నతమైన శరణాగత మార్గాన్ని ప్రభోదించి భక్తులకు అభయం ఇచ్చారు.

నేను ఎప్పుడూ సహజంగా శరణాగతి మార్గాన్ని అనుసరించే వాన్ని. నా బాధ్యతలను భారాలను భగవాన్ పై వుంచి సర్వమూ ఆయనకే వదలి నా శక్తి అనుమతించినంత వరకు శరణాగతి చెందటమే చేతనౌను. ఇప్పుడు భగవాన్ తమ మహా సమాధి ముందు గూడా ఈ మార్గాన్నే నాకు అనుగ్రహించారు. శరణాగతి ని ఇట్లు చెప్పుకోవచ్చు.



శ్రీ షిర్డీ సాయిబాబా



శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

**“నీవు చేయవలసినదల్లా శరణాగతి చెందటమే! సకలమూ నాకు వదులు. నిజంగా పరిపూర్ణ శరణాగతి చెందినవానికి గురువు – “ఇది చేయలేదు, అది చేయలేదని ఫిర్యాదు చేయటానికి అవకాశం లేదు”.**

నిజానికి శరణాగతి అనేది సరికొత్త మార్గం కాదు. అనుశ్రుతం వస్తున్నదే. కాని ఇప్పుడు ప్రత్యేక పరిస్థితుల్లో భగవాన్ నాకు భోదించడం మహాభాగ్యమని భావిస్తున్నాను .

భగవాన్ ఇట్లా కావాలనే అనుగ్రహించారు. ఇది యాదృచ్చికం కాదని గాఢంగా నమ్ముతున్నాను. ఈ భోధామృతం నాకు గొప్ప శాంతిని, స్థిమితాన్ని ఇచ్చింది**. ఏది ఎట్లా జరుగుతున్నా, భగవాన్ నావంకే చూస్తున్నారు. సందేహం లేదు.** భగవాన్ నా వంక చూడటం లేదని, నా కొరకు –“ఇది చేయలేదు, అది చేయటంలేదు” అని తలచటం వెర్రితనం.

జగద్రక్షకుడైన భగవాన్ సర్వదా కాపాడుతూనే వున్నా, ఈ అభయాన్ని అనేకసార్లు భగవాన్ చూపునుండి, మాటలనుండి అంతేకాక


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

నిజజీవితంలో అనుభవపూర్వకంగా కూడా గ్రహించాను. జగదీశ్వరుడైన శ్రీ రమణదేవునకు శరణాగతి చెందుదము గాక!

**అమ్మా! మనం ఏమీ చేయలేము – చేయకుండా ఉండలేము. ఆ మహనీయుడు ఎలా ఆడిస్తే అలా ఆడవలసిందే. సర్వస్య శరణాగతి చేసి కుర్చోవలసిందే. వారెలా అడమంటే అలా ఆడవాలసిందే. మనం తప్పులు చేసి బాధలు తెచ్చుకుంటూ ఉంటే ఆ మహనీయుడు చూస్తూ ఊరుకుంటాడా?** అందరి విషయం వేరు, మన విషయం వేరు. నిశ్చింతగా ఉండడమొక్కటే మనం చేయవలసింది. అంతామంచిగా ఉండాలని ఆశించు చున్నా.

**<u>ఉదాసీనో గతవ్యధః సర్వారంభ పరిత్యాగీ మయోద్భక్త స్వమే ప్రియః</u>**

**గతాన్ని గూర్చి చింతించక, భవిష్యత్తుని గూర్చి ప్లాన్లు వేయక, live in the present లో ఉన్నవాళ్ళే నాకు మంచి భక్తులు. ఇది గీతా వాక్యము. శ్రీ మాస్టారి మాట.** నిశ్చింతగా ఉండండి.

శ్రీ స్వామి వారు ఆశీస్సులు సదా మిమ్ము రక్షించాలని ప్రార్థిస్తూ

మీ పె.సుబ్బరామయ్య, 1-8-05

*********** సద్గురు దేవా శరణం శరణం ***********


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

# భక్తుల అనుభవాలు

శ్రీరామకృష్ణ బట్టు ఇలా చెప్తున్నారు :

1. నేను ఆఫీసుకు లేటుగా వెళితే ఆ పూట అన్నం తినకుండా ఉండే నియమం పెట్టుకున్నాను. కొన్ని రోజులు గడిచింది. తర్వాత నాకొక అనుమానం వచ్చింది ఇదంతా నేను అనవసరంగా పెట్టుకున్న నియమమా లేదా సార్ కి ఆదేశంగా పెట్టుకున్నానా అని అనుమానం వచ్చింది. అందువలన నేను వెంటనే సార్ తో మనస్సులో "సార్! పెట్టుకున్న నియమం మీకు ఇష్టమైతే ఎదురుగా వచ్చే కారు నెంబర్ చివర్లో 0 ఉంటే ఈ నియమాన్ని హృదయ పూర్వకంగా పాటిస్తాను"అని చెప్పుకున్నాను. చాలా చిత్రంగా ఎదురుగుండా వచ్చే కారు యొక్క నెంబర్ చివర్లో జీరో ఉన్నది. అంతే ఆ సూచన సారు ఆజ్ఞాపించింది అన్నట్లు తీసుకొని ఆఫీస్ కు లేటుగా వెళ్లకుండా ఉండేది ఒకవేళ లేటుగా వెళితే ఆ పూట అన్నం తినకుండా పాటిస్తున్నాను. నియమం పెట్టుకున్న తర్వాత ఆఫీసుకి లేటు గా వెళ్ళేది నెల రోజుల్లో ఒకటి రెండు రోజులకు వచ్చింది అంతకు ముందు దాదాపు 4 - 5 రోజులు లేటుగా వెళ్లేవాడిని.
2. 2019 జులై 7వ తేదీన మా అబ్బాయి సైకిల్ మీద వస్తూ రాయి తగిలి క్రిందపడితే తెలిసిన వాళ్ళు హాస్పిటల్ కి తీసుకెళ్లారు.

ముందు పళ్ళు ఊడిపోవటం వల్ల, చెన్నై రామచంద్ర మెడికల్ సెంటర్ లో అడ్మిట్ అయ్యి, చిన్న సర్జరీ చేయించుకుని వారం రోజులు ఉండాల్సి వచ్చింది. ఇంత పెద్ద ప్రమాదం లో కూడా వాడికి నొప్పి లేకుండా చేయటం కేవలం సార్ కే చెల్లింది. ప్రతిరోజు నర్స్ వచ్చి pain killer voveran ఇంజెక్షన్ ఇస్తానంటే వద్దు, నాకు నొప్పి లేదు అనేవాడు. మిగతా ఇంజెక్షన్ మాత్రం చేయించుకునే వాడు. అంటే మన జాతకం వల్ల గాని, ఆలోచనలు, కర్మ వల్ల గాని ప్రమాదం జరగవలసి ఉండి జరిగినా, కొండంత ని గోరంత గా మార్చి రక్షిస్తారు.

3. అమ్మగారు ఒక ఆదివారంనాడు నెల్లూరు లో ఉన్న వాళ్ళమ్మాయి (సుమతి అక్క) వాళ్ళ ఇంట్లో నుంచి బయలుదేరి గొలగమూడికి సాయంత్రం ఆరు గంటలు దాటిన తర్వాత వచ్చారు. అప్పుడు వచ్చిన అమ్మ గారు నాతో "ఇంట్లో కొన్ని పనులు ఉన్నాయి. నువ్వు చేసి పెడతావా? కానీ నువ్వు చేసే సరికి లేట్ అవుతుంది మరి నీకు ఇబ్బంది అవుతుందేమో అని అడిగారు. అలాగే అమ్మగారు నేను పనిచేసి బయలుదేరి వెళతాను. ఎట్లాగు నేను గుంటూరు వెళ్ళాలి రాత్రి రెండు గంటలకి కూడా గుంటూరుకి ట్రైన్స్ ఉంటాయి. అందువలన ఇబ్బంది లేదు అమ్మగారు అని చెప్పాను. అమ్మ గారే నాతో రైళ్లు ఉంటాయిలే గాని, నీకు రాత్రిపూట ఆటోలు ఎక్కడ

దొరుకుతాయి అన్నారు. కానీ పని చేసి మధ్యలో బయటకు వచ్చిన తర్వాత ఒక ఆలోచన వచ్చింది ఆటో బాడుగ మాట్లాడుకుని వెళదాము అని వాకబు చేస్తే ఆటో లు రాత్రుళ్ళు బాడుగకు రావట్లేదు అని చెప్పారు. సరే సార్. అంతా మీ ఇష్టం. ఎలా కుదిరితే అలా జరిపించండి అనుకున్నాను. ఇంతలో వేణుగోపాల్ సార్ వాళ్ళ పెద్దబ్బాయి సాయి నన్ను చూసి మాట్లాడుతూ మా నాన్నవాళ్ళు పిఠాపురం వెళ్లి వస్తున్నారు అందువలన రాత్రి ఒంటి గంటకి నేను రైల్వే స్టేషన్ కి వెళ్లి ఆయన తీసుకు వస్తాను అప్పుడు రైల్వే స్టేషన్ దగ్గర మిమ్మల్ని డ్రాప్ చేస్తాను అని చెప్పాడు. అంతే ఆ క్షణం నాకు ఎంతో ఆనందం కలిగింది. సార్ కి మనం సేవ చేయడానికి పూనుకుంటే, మనకు అవసరమైన సమస్తం సార్ సమకూరుస్తారు అని చక్కగా అర్థం అయింది.

4. ఇలాగే, ఇదివరకు ఒకసారి గొలగమూడి నుండి అమ్మగారి దర్శనం కోసం నెల్లూరు (సుమతి అక్క వాళ్ళ ఇంటికి) వెళ్లటమా లేక సదుపాయంగా వేణుగోపాల్ సర్ కార్లో మద్రాస్ వెళ్ళటమా అని ఆలోచించి, అమ్మ గారి దర్శనానికే వెళ్ళాను. చక్కగా దర్శనం అయినాక ఫోన్ చేస్తే, వేణుగోపాల్ సార్ వాళ్ళ అత్త గారిని దింపటం

కోసం నెల్లూరు వచ్చారు అని తెలిసి, నేను అయ్యప్ప గుడి దగ్గర వాళ్లని కలుసుకుని హాయిగా కార్లో మద్రాస్ చేరుకున్నాను.

5. నేను కళ్ళజోడు ని ఐదు వందల రూపాయలకు కొన్నాను. మా ఆఫీస్ లో కళ్ళజోడు కొనుక్కున్నప్పుడు బిల్లు పెట్టుకోవచ్చు. ఎంత బిల్లు పెడితే అంత డబ్బులు ఇస్తారు. నేను అందువలన 500 రూపాయలు కళ్ళజోడు కి ఐదు వేల రూపాయల బిల్లు పెట్టి డబ్బులు తీసుకున్నాను. ఆ తర్వాత నుండి నాకు కళ్లు తిరగటం ప్రారంభం అయింది. కొన్నాళ్ళ తర్వాత నేను తట్టుకోలేక వెంకయ్య స్వామి! ఇది నేను 500 రూపాయలకు 5000 రూపాయలు తప్పుడు బిల్లు పెట్టడం కారణం అయితే 5000 రూపాయలు అన్నీ మీకు దక్షిణగా ఇచ్చేస్తాను అని చెప్పుకున్నాను. అంతే స్వామికి చెప్పుకున్న తరువాత రోజు నుండి, కళ్ళు తిరగటం పోయింది.

6. సార్ భౌతికంగా మన మధ్య ఉన్నప్పుడే ఒక రోజు రాత్రి నాకు కలలో కనబడి అన్నం వడ్డించి పిలిస్తే నేను గుడికి వెళ్లి వస్తాను అని అంటే చెప్పులు వేసుకుని వెళ్ళు అని చెప్పారు. నేను మందిరం నుండి వస్తూ ఒకరితో ఎక్కువ సేపు కబుర్లు చెప్పాను. సార్ దగ్గరకి వెళ్లి కాళ్ళు కడుక్కొని వస్తానని చెప్పి వెళ్ళాను. తర్వాత సార్ అక్కడ లేరు. అన్నం తినే అవకాశం కోల్పోయాను. తెల్లవారిన తర్వాత

అయ్యో ఎంత అదృష్టం పోయిందో అనిపించింది. గొలగమూడికి వచ్చినప్పుడు సార్ కి చెప్పి సార్ మీరు పెట్టిన అన్నం తినలేకపోయాను కానీ నిజ జీవితం లో అలా జరగకుండా చూడండి....అని చెపితే సార్ మొదట మౌనంగా ఉన్నారు. తరువాత మళ్ళీ సారొక్కరే ఉన్నప్పుడు ప్రార్థిస్తే, సరే అన్నారు. సార్ 2017 లో సమాధి అయ్యారు. 2019 నవంబర్ లో నాకు కలలో ఒక రూములో సార్ మంచం మీద విష్ణు మూర్తి లాగా పడుకున్నారు. అమ్మగారు లక్ష్మీదేవి లాగా కాళ్ళు నొక్కుతున్నారు. వేణు రాలేదా అని అడిగారు. అంతలోనే వేణు గోపాల్ గారు వచ్చారు. తర్వాత క్రింద కూర్చుని అన్నం పెట్టారు. ఇంకా ఎవరైనా ఉన్నారో పిలువు అన్నారు. వేరే వాళ్ళు వస్తే వాళ్ళకి కంచం ఇవ్వాలని నేను త్వరగా తింటున్నాను. దీనిని నాకు సార్ సర్వమూ చూసుకుంటాను అని చెప్పినట్లు ఉన్నది. సమాధి తర్వాత కూడా నాకు ఏమి కావాలో నాకు ఇచ్చిన మాటని నెరవేర్చారు.

సాయి తనకు శ్రీ సార్ స్వప్న దర్శనాలను – సందేశాన్ని అందించిన సన్నివేశాలను ఇలా పంచుకుంటున్నాడు.

- శ్రీ సార్ సమాది అయ్యాక శ్రీ సార్ తరచూ స్వప్నంలో దర్శనం అయ్యేది. ఒక సంవత్సరం అలా అయ్యాక స్వప్న దర్శనం కొద్ది

రోజులో, నెలలో కాలేదు. ఒక రోజు శ్రీ సార్ ఈ మధ్య దర్శనం ఇవ్వలేదే? అను కొని పడుకున్నాడు. ఆ రోజు రాత్రి శ్రీ సార్ స్వప్న దర్శనం ఇవ్వటం – స్వప్నంలోనే సార్ కు నమస్కరించు కోవటం జరిగింది. ఇలానే మరోసారి కూడా. శ్రీ సార్ స్మృతి మాత్ర ప్రసన్నులు అని సమాధి తరువాత కుడా మరల మరల ఎరుక పరుస్తున్నారు.

- ఈ మధ్య ఒక సారి సాయి కి ఆఫీస్ లో కొంత భిన్న అభిప్రాయాల వల్ల, దాని ఆలోచన వల్ల నిద్ర సరిగా పట్టక ఒక రోజు 3 గంటలకు మెలుకవ వచ్చింది. అప్పుడు పూజ రూమ్ లో పటాల వద్ద కూర్చొని శ్రీ సార్ తో విన్న వించు కుంటూ సందేశం కోసం శ్రీసార్ లెటర్స్ బుక్ తెరిస్తే అది లాస్ట్ పేజి లోని "శ్రీ భరద్వాజ మాస్టారి రచనలు" అని వరుసగా మాస్టారి రచనలు వున్నాయి. శ్రీ సార్ మాస్టారి రచనలు చదవ మంటున్నారు అని అనిపించింది. కాని ఇది చివ్వరి పేజి కదా సంపూర్ణ వాక్యం కూడా లేదు అని మధ్య మరో పేజి తీసాను. అచ్చట శ్రీ సార్ రాజు కు వ్రాసిన లెటర్ లో పూర్తి వాక్యం తో "మాస్టారి చరిత్రలు, మరల మరల చదువు. పారాయణాలు అని తొందర పడ వద్దు. వారి రచనలలోని సత్యం హృదయగతం చేయమని ప్రార్థించు"

అని వుంది. శ్రీ సార్ దయతో వారి సందేశం మరింత స్పష్టంగా వెంట వెంటనే అనుమానం లేని రితి తెలియ పరిచారు అనిపించింది. శ్రీ సార్ భౌతికం గా ఉన్నప్పుడు సాయి తో ఒక సందర్భంలో నీకు మాష్టారి చరిత్రలు అన్ని ఇంకో రీడింగ్ ఇప్పించాలి అన్నారు కాని, తరువాత ఆ ప్రస్తావన మరల రాలేదు. సార్ సమాధి అనంతర సందేశం వారి పూర్వ ఆదేశాన్ని మరల తెలపడం శ్రీ సార్ నిత్య సత్యులు అని, స్మృతి మాత్రప్రసన్నులు అని తెలుపుతోంది.

- ఈ సందర్భము లోనే ఆఫీస్ లో ఒక నిర్ణయం కోసం “ఇప్పుడు ఉన్న పొజిషన్ లో (నేను) మార్పు అడగాలా / చేసుకోవాలా ?” అని శ్రీ సార్ (ఫోటో ముందు కూర్చొని) ను మనసులొ ప్రశ్నిస్తే వెంటనే సమాధానంగా” నీవు అడిగితె ఆ పోసిషన్ లో ఉంచారా (ఉంచానా) ? మరి దాని మార్పు నువ్వు చేసుకోవడం / అడగటం ఏమిటి ?” అని హృదయం లో పలికారు, ఆత్మ ప్రేరణాధికారి అయిన ఆ సద్గురు మూర్తి.

ప్రసాద్ ని సారు ఉల్లిపాయలు తినొద్దు అని 2014 సం||లో చెప్పారు. అప్పటినుండి తినకూడదు అని చెప్పి అనుకున్నా దాని మీద వ్యామోహంతో ఇంట్లో వాళ్ళు ఎప్పుడైనా చేసినప్పుడు లేకపోతే నెలకు









రెండు మూడు సార్లు ఉల్లిపాయ తినటం చేసేవాడు. సార్ సమాధి అయిన తర్వాత కూడా తింటూ సార్ మాట ఆచరించ లేకపోతున్నానే అని బాధ పడేవాడు. కానీ చిత్రంగా 2019 జులై ఆగస్టు నుంచి ప్రసాద్ కి ఉల్లిపాయ తినకుండా ఉండాలి అని చెప్పి నిర్ణయించుకున్నాడు. అప్పటినుండి ఆ నియమ సహజ సిద్ధమైపోయింది. ఉల్లిపాయ మీద వ్యామోహం లేకుండా పోవటం అనేది సార్ యొక్క కృప! ఇలానే సార్ బంగాళదుంపలు కూడా తినద్దని చెప్పారు. ఇప్పటికీ ప్రసాద్ అవకాశం ఉన్నప్పుడల్లా తింటున్నాడు. కానీ సార్ ప్రసాద్ కున్న దురలవాటును (సద్గురువు చెప్పిన వెంటనే యదాతథంగా చేయక పోవటాన్ని ) అనంత కరుణతో నశింప చేసి రక్షించమని ప్రార్థిస్తున్నాడు.

ప్రసాద్ 28 నవంబరు 2019 కు బెంగళూరు నుండి హైదరాబాదు ట్రైన్ టికెట్ బుక్ చేశాడు. తర్వాత రోజు ప్లాన్ ప్రకారం తన పిన్ని వాళ్ళ ఇంటికి వెళ్లి ఒక కాన్ఫరెన్సు కి వెళ్ళాలి. ఉదయం పూట సమయం సరిపోదు కానీ నాంపల్లి బాబా దగ్గరికి వెళితే బాగుంటుంది అనుకున్నాడు. ఇంటి నుండి బయలుదేరే ముందు సార్ కి నమస్కారం చేసి మీ సేవ చేసేటట్లు అనుగ్రహించండి అని ప్రార్థన చేశాడు. గంట 20 నిమిషాల ముందు రైల్వే స్టేషన్ కి బయలుదేరితే ట్రైన్ వెళ్ళిపోయింది. అప్పటికప్పుడు బస్సు టికెట్ రిజర్వేషన్ స్నేహితుడైన రామకృష్ణ వాళ్ళింటికి వెళ్ళాడు. అక్కడి


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

నుండి నాంపల్లి బాబా సమాధి మందిరం ఒకటిన్నర కిలోమీటర్లు దూరం మాత్రమే. నాంపల్లి బాబా సమాధి మందిరాన్ని దర్శనానికి వెళుతూ వెళుతూ ధునీవాలా దాదా గారి చరిత్ర గ్రంథం తీసుకెళ్లాడు. అక్కడ పూజారి అప్పారావు గారు ప్రసాద్ చేతిలో ఉన్న పుస్తకం చూసి ఇవాళ ధునీవాలా దాదా గారి సమాధి చెందిన రోజు. పొద్దున్నే అనుకుంటున్నాను ఈ రూపంలో ఆయన వచ్చేసాడు అని చెప్పి పుస్తకం తీసుకుని కళ్ళకద్దుకుని, ఆ రోజు సుధీంద్రబాబు గారి సమాధి చెందిన రోజు కూడాను అని చెప్పారు. అట్లా ఇద్దరు మహనీయులు సమాధి చెందిన రోజు నాంపల్లి బాబా గారి దర్శనం చేసుకోవటం ప్రసాద్ యొక్క అదృష్టం. అంతేకాకుండా ఆ రోజు సాయంత్రం శ్రీ భరద్వాజ మాస్టర్ గారి సతీమణి దర్శనానికి ప్రసాద్ వెళ్లి అక్కడ కొంచెం సేపు ఉండి సాధన చేసుకోగలిగాడు ఇదంతా సార్ కృప వల్ల మాత్రమే సాధ్యము!

హైదరాబాద్ వెంకటేశ్వర రావు భార్య స్కూటర్ ని ఇంటి బయట పార్క్ చేసి తాళం తీసుకోవటం మర్చిపోయింది. ప్రతి రోజు రాత్రి పుట బయట ఉన్న స్కూటర్ ని ఇంట్లో పెట్టేరితి, ఆరోజు పెట్టె టప్పుడు, బండికి తాళం లేదని తెలుసుకొని అలానే లోపల పెట్టారు. వెతికినా తాళాలు కనపడక పోయేసరికి భయమేసి సార్ కి నమస్కరించి మీరే రక్షించాలి అని


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

చెప్పుకున్నారు. తరువాత రోజు ఎదురింటి వాళ్ళు, గోడమీద ఉంది అని స్కూటీ తాళం తీసుకు వచ్చి ఇచ్చారు. అలా సార్ రక్షించారు.

వెంకటేశ్వరరావు కి ఒక రోజు హాఫ్ డే లీవ్ పెట్టాడు. అప్పుడు ముఖ్యంగా రెండు పనులు చేయాలి. అవి ఏమిటి అంటే 1. పేపర్ వాల్యుయేషన్ చేయాలి 2. ఇంకోటి పేపర్ మోడరేషన్ చేయాలి అంటే ఇంకొకరు డిజైన్ చేసిన పేపరును రివ్యూ చేసి దాన్ని కరెక్ట్ చేయాలి. సామాన్యంగా అలా చేయటానికి మూడు రోజులు టైం ఉంటుంది. కానీ ఈ రెండు పనులలో ఏమి చేయాలని చీట్లువేస్తే పేపరు మోడరేషన్ చేయమని వచ్చింది. సార్ మోడరేషన్ చేయమని చీట్ల ద్వారా చెప్పారు. అంతకు ముందు రోజు కాలేజీలోఒక కొత్త సర్క్యులర్ వచ్చింది. దాంట్లో ఒక్క రోజులో పేపర్ సింగిల్ సిట్టింగ్ లో చేయాలి అని చెప్పి ఉంది. అంటే ఏది చేయాలి అనేది కూడా ఎంతో ముఖ్యమైన విషయాలను కూడా చేస్తున్నారు అని తెలుస్తోంది.

శేషు కృష్ణ నవంబర్ నెలలో శ్రీ గురుచరిత్ర పారాయణ చేశాడు. పూర్తయిన రోజు రాత్రి సార్ కలలో కనపడి శేషుకృష్ణ ఏ పని చేస్తున్నా భగవంతుని, మాస్టర్ ని గుర్తుంచుకో అని చెప్పారు. గురు చరిత్ర పారాయణ చేస్తే సార్ కనపడటం అంటే సార్ శ్రీ దత్తాత్రేయుడు అని చెప్పి నమ్ముతున్నాను.

ఒకసారి శేషు వాళ్ళ అమ్మగారు, అక్క గొలగమూడిలో ఉన్నారు. సారు వారి దగ్గరకు వచ్చి "అమ్మా! సాయి మాస్టర్ నిలయం పైన అంతా కూడా చాలా దుమ్ము, ధూళిగా ఉంది. అది శుభ్రం చేసి పెడతారా! నేను నా అనే వాళ్ళకు మాత్రమే చెపుతాను" అని చెప్పారు. అప్పుడు మా అమ్మ మా అక్క 'సార్! మీరు చెప్పింది మేము చేస్తాము' అని చెప్పి మొదటి అంతస్తులో ఉన్న రూమ్ ని శుభ్రం చేసారు. ముఖ్యంగా పని చేయటం కన్నా కూడా సార్ అన్న మాట "నా అనే వాళ్ళకే చెప్తాను" అనేది మా మనసులో అలా నిలిచిపోయింది.

**సాయి సుబ్రహ్మణ్యం ఎలా తనను సార్ నిర్నిద్రులై కాపాడుతున్నారో చెపుతున్నారు:**

శ్రీ సుబ్బరామయ్య సార్ సమాధి చెందిన రెండవరోజు సార్ సమాధి కార్యం అయిన తరువాత సార్ కి ఏమి చేయాలా అనే ప్రస్తావన వచ్చింది. అచ్చటివారు 13వ రోజు ఏమి చేయాలో నిర్ణయించారు. నేను మరురోజు ప్రయాణం చేస్తూ నగేష్ తో సంభాషణలో సార్ మనల్ని సొంత బిడ్డలలాగా చూసారు, మనకు తండ్రి కంటే ఎక్కువ కదా సార్ సమాధి అనంతరం మహాత్ములకు ఏ కార్యం చేస్తే బాగుంటుంది అని కొంత డిస్కషన్ వచ్చింది. మనస్సులో తండ్రి ఉత్తమగతుల కోసం కుమారులు

చేసే క్రియలు ముఖ్యమని భరద్వాజ మాస్టర్, సార్ చెప్పినది (శివనేసన్ స్వామి మాటలు) గుర్తుకు వచ్చి రోజుఏదో కొంచెమైనా సార్ కు చేయాలనిపించింది. అ రోజు రాత్రి కలలో ప్రాణం లేకుండా ఉన్న శరీరాన్ని స్నానం చేయించడానికి కూర్చోబెట్టడం చేస్తున్నారు. అంతలో సార్ శరీరంలోకి ప్రాణం వచ్చి "ఓం సాయినాధాయ నమః, ఓం గురుదేవ" అని పలుకుతున్నారు. వెంటనే కొంతమంది సార్ కి ప్రాణం వచ్చిందని ఫ్యాన్ తీసుకువస్తున్నారు. ఈ స్వప్న దర్శనంతో ఉత్తమగతికై సామాన్యులకు చేసే క్రియల కన్నా మృత్యువుపై ఘన విజయం సాధించిన మహాత్ములకు ఉత్తమ లోకాల నుండి వారి ఆశీస్సులు మనకు అందేందుకు కృతజ్ఞతగా చేయవలసిన పూజ, నిత్య నైవేద్యం (కొంత ఎక్కువగా) ఇస్తే బాగుంటుందని సార్ ప్రేరణగా భావించాను.

అ ప్రేరణతో రోజూ లఘు పూజ, సార్ కు నైవేద్యంగా ప్రతిపూట కొంత ఎక్కువగానివేదించటం ప్రారంభించాను. కొన్ని రోజుల తర్వాత ఒక టూర్ కు వెళ్ళవలసి వచ్చి ఆ ప్రయాణాలలో రెండు మూడు రోజులు శ్రద్ధగా నివేదన చేయలేదు. అ తర్వాత రోజు రాత్రి సార్ కలలో నగేష్ ఒడిలో తలపెట్టుకుని పడుకొనికనిపించారు. సార్ నాకు ఏదో పనులు వరుసగా ఆదేశించి చేయిస్తున్నారు. ఇంతలో ఒకరెవరో అవధూత లీల గ్రంథాన్ని ఇమ్మని అడిగారు. నేను ఇస్తాను అన్నాను. కానీ నేను సార్

దగ్గరే కూర్చున్నాను. సార్ నన్ను ‘పద పద, ఒప్పుకున్నా పని క్షుణ్ణంగా చేయాలి’ అన్నారు. మెలుకువ వచ్చాక నేను అనుకున్న లఘుపూజ, మూడుపూటలా తగినంత నివేదనను శ్రద్ధగా చేయమనిసార్ హెచ్చరిస్తున్నారని స్ఫురింప చేసారు. సార్ సమాధి చెందినా నిత్యసత్యులని తెలిపి వారి కృపకు కృతజ్ఞతగా లఘుపూజ, నైవేద్యం చేయటం మొదలుపెట్టించి దానిలో జాప్యాన్ని భౌతికంగా వున్నప్పుడు ఎలా హెచ్చరించేవారో అదే రీతిలో ఇప్పటికీ హెచ్చరిస్తూ నడిపిస్తున్నారు.

**సార్ గారి భార్యగారికి (అమ్మగారికి) 27 జూన్ 2017 రాత్రి స్వప్న వృత్తాంతం:** ‘'అయ్యవారు పిలుస్తున్నారని చెప్పటం వలన అమ్మగారు సాయి మాస్టర్ నిలయంకి వచ్చారు. అక్కడ సార్ చాలామందితో కలసి పనిచేస్తున్నారు. అమ్మగారిని చూసిన సార్ ఒక వస్తువిచ్చి కడుక్కురమన్నారు. కడిగి తీసుకు వచ్చిన తర్వాత సార్, అమ్మగారు అక్కడ పనిచేసే చిన్నపిల్లవాడిని చూసి నవ్వుకున్నారు. తర్వాత అమ్మగారు సార్ తో ‘ఏడకి పోయావు, ఇంటికి రా’ అన్నారు. సార్ “నేనింటికి రాను, నేనిక్కడే ఉంటాను’ అని చెప్పారు.

సార్ భార్యగారికి (అమ్మగారు) సార్ కలలో కనపడిన విషయాన్ని హైదరాబాద్ వీరప్రతాప్ జూన్ 29వ తేదిన తన భార్యతో చెప్పాడు. ప్రతాప్ భార్య పడుకోబోయే ముందు 'సార్ నాకు దర్శనం ఇస్తారా? అక్కడికి వెళ్లేవారికి మాత్రమే ఇస్తారు కాబోలు' అని అనుకుంది. రాత్రి కలలో సార్ ఇలా చెప్పారు: **"అక్కడికి వస్తేనే దర్శనం ఇస్తాను అని కాదు, కల్మషం లేని మనస్సుతో ఎవరు ఎక్కడ అనుకున్నా వాళ్ళకు దర్శనం ఇస్తాను. కల్మషం లేని మనస్సు ఎవరికి ఉంటుందో వారికి నా ఆశీర్వాదం ఎప్పుడూ ఉంటుంది.**" తన భవిష్యత్ గురించి భయమేస్తోంది అన్నదానికి సార్ ఆమెకు 40సం||లు అప్పుడు, 50సం||లు అప్పుడు, 60సం||లు అప్పుడు ఎలా వుంటారో చూపించి, చూడు ఇక్కడ ఎంత సంతోషంగా ఉన్నారో, ఏమీ దిగులుపడకు అని చెప్పారు. తను ఏమన్నా తప్పు చేసానా సార్ అని అడిగితే తలమీద చేయి వేసి "ఏం తప్పు చేయలేదు తల్లీ!" అని అన్నారు.

## నాటికి –నేటికి పిలిచిన పలికే దైవం –శ్రీసుబ్బరామయ్య సార్

సార్ తమ శరీరం చాలించటానికి ఒక వారం ముందర గురువారం సాయంత్రం స్నానం చేయించిన తర్వాత కోటేశ్వరరావు గారితో మాట్లాడుతూ "వారం తర్వాత ఉండను" అని మరోసారి "వారం తర్వాత

ఉండను" అని చెప్పి కోటి గారితో "ఎవరితోను చెప్పవద్దు "అని అన్నారు. కోటి గారికి సార్ అన్న మాటలు పూర్తిగా అర్ధం కాలేదు. సార్ చెప్పవద్దు అన్నారు కాబట్టి ఎవ్వరితోను చెప్పలేదు. ఆ రోజు రాత్రి కలలో ఒక దివ్య దర్శనం అయ్యింది. శ్రీ సార్ వాళ్ళ ఇంటివద్ద ఎందరో గుమ్ముగూడి ఉన్నారు. షామియానాలు వేసి ఉన్నాయ్. సార్ వాళ్ళ ఇంటి దగ్గరకు అందరిని తోసుకుంటూ వెళుతుంటే కొందరు అక్కడ ఏడుస్తూ ఉన్నారు.లోపల చుస్తే సార్ కూర్చొని నవ్వుతూ"**వీళ్ళంతా పిచ్చి వాళ్ళు.** ఏమిటి వీళ్ళు అందరు ఏడుస్తున్నారు? **నేనెక్కడికిపోయాను. ఇక్కడే ఉన్నాను కదా !**" అంటున్నారు. కల మెలుకువ వచ్చింది. మరు రోజు ఉదయం బయలుదేరి కోటేశ్వరరావు గారు వారి బంధువుల ఇంటికి వెళ్ళవలసి రావటం తోవెళ్లారు. వారం గడిచింది. శుక్రవారంరోజు ఉదయమే సార్ చెప్పినది ఏమవుతుందోచూడాలనే ఉత్సుకతతో గొలగమూడి బయలుదేరుతుండగా వేంకటేశ్వర్లు వద్ద నుండి సార్ కు బాగులేదని ఫోన్ వచ్చింది. వెళ్లి చుస్తే సార్ చెప్పినట్లే సార్ శరీరం చాలించారు అని తెలిసింది. పూర్తి స్పృహతో, ఎరుకతో సార్ తనువు చాలించారు అనటానికి ఇది ఒక నిదర్శనం.

సార్ చివరి రోజుల్లో సంవత్సరం పైగా కోటి గారు సార్ కు స్నానంచేయించే వారు. సమాధి అనంతరం కూడా రోజు అభిషేకానికి,

ఉదయ హారతికి వచ్చి సార్ ను సేవించు కొంటున్నారు. ఈ మధ్య జరిగిన ఈ క్రింది అద్భుతమైన అనుభవం సార్ ఇప్పటికీ శ్రద్ధ తో వారి సమాధిని, వారిని సేవించే వారిపై తన దృష్టి అంతకంటే ఎక్కువగా నిలుపుతారని తెలుపుతోంది.

2018 మే లో ఒకరోజు నారాయణకి సార్ కలలో కనపడ్డారు. స్వప్న వృత్తాంతం

సార్ : "వాడు వారం రోజులు నుండి రావట్లేదు. నాకు తెలుసు ఎందుకు రావట్లేదో "

నారాయణ : ఎవరు సార్?

సార్ : "వాడేరా ఒళ్ళు తుడుస్తాడు కదరా వాడే. నువ్వు అయినా రావచ్చు కదా" అన్నారు.

నారాయణ వెంటనే బయలుదేరి సార్ సమాధి దర్శనం చేసుకున్నాడు. ఎప్పుడు ఉదయం అక్కడ ఉండే కోటేశ్వరరావు గారు లేక పోయేటప్పటికి, సార్ స్వప్నం లో జరిగిన సంభాషణ అర్ధమై కోటేశ్వరరావుకి ఫోన్ చేసి "ఏం సార్ దగ్గరకు రావట్లేదు?"అని అడిగితే కోటేశ్వరరావు "వారం క్రితం కుడి చేయి భుజం పట్టేసింది నారాయణ!

మందులు వాడుతున్న తగ్గట్లేదు" అని చెప్పారు. నారాయణ తనకు జరిగిన స్వప్న వృత్తాంతం చెప్పాడు. వెంటనే నొప్పి అయినా సార్ అభిషేక సేవకు వెళ్ళటం మరలా మొదలు పెట్టారు. మూడవ రోజుకు ఏ మందులూ లేకుండా నొప్పి తగ్గిపోయింది. ఈ సంఘటన శ్రీ సాయి నాధుడు సమాధి అనంతరం దాసగణుకు,జోగ్ కు స్వప్న దర్శనమిచ్చి 13 రోజుల,40 రోజుల కార్యం చేయించుకున్నట్లు ఉంది. అంటే సార్ నిర్నిద్రులై ఎవరు సేవ చేస్తున్నారు?వారు ఎప్పుడుఏమారుతున్నారు? అని ఇప్పటికి మనprogress చూడటమే కాక తనప్రత్యేక పద్దతిలో సరి చేసి సేవా భాగ్యం కల్గిస్తూ, ఆసేవ ద్వారాఅన్ని ఇబ్బందులు తొలగిస్తామని తెలియచేస్తున్నారు.

సాయి మాస్టర్ సేవా ట్రస్ట్ కార్యక్రమాలు ఏవి చేసేటప్పుడైన శ్రీసార్ కు ముఖతా నివేదించుకొని సార్ ఆశీస్సులు వాచా ఇచ్చిన తరువాతనే మొదలు పెట్టడం సాయి మాస్టర్ ముఖ్య నిర్వాహకులైన వేణుగోపాల్ గారికి అలవాటు.

సార్ మొదటి ఆరాధనకు (జూన్ 9, 2018) ఇంకా కొన్ని రోజులు ఉంది. ఆరాధన కార్యక్రమాలు ఎలా జరుగుతాయని వేణుగోపాల్ గారు ఉద్విగ్నతగా ఉన్నారు. అలవాటుగా సార్ కు నివేదించు కొంటున్నాసార్

మాటగా భౌతికంగా శుభాశీస్సులు పొందలేము కదా అని వెలితిగా ఉన్నారు. ఒకరోజు ఉదయం స్నానం చేస్తుంటే భౌతికంగా ఉన్నప్పటిసార్ మాటగా హృదయానికి చాలా స్పష్టంగా "అంతా బాగా జరుగుతుంది" అనివినపడింది. అంతే వెంటనే వేణుగోపాల్ గారికి మనస్సు ప్రసన్నం అయ్యింది. అలానే అన్ని కార్యక్రమాలు సజావుగా జరిగాయి. ఆరాధనలో అందరూ తమ వీలును బట్టి ఒకటి, రెండు రోజులు ముందర వచ్చి తమ ఇంటిలో పనిలాగా సేవ చేసుకోగలిగారు. సార్ సత్సంగం, పూజ, సార్ తో పాటు సార్ కట్టించిన భవనాల సందర్శనం, భజన, సార్ యొక్క వీడియోలు మొదలైన కార్యక్రమాలలో అందరకీ సార్ తో ఉన్నామనే భావన కలిగింది.

వేణుగోపాల్ గారి తమ్ముడు నారాయణతో మార్చి 2018లో మాట్లాడుతూ 'సర్లే సార్ ఆరాధనకు వస్తాలే' అని చెప్పాడు. తర్వాత మర్చిపోయాడు. జూన్ 8 వ తారీఖున అతని కలలో సార్ కనపడి "ఆరాధనకు వస్తానని మాట ఇచ్చి మర్చిపోయావే" అని హెచ్చరించారు. ఆరాధనకు వచ్చిఅతను సార్ దర్శనం చేసుకున్నాడు.

దమ్మపేట వాస్తవ్యులు దారా నాగేశ్వరరావు గారు **గొలగమూడిలోఉన్న ప్రతిరోజూ ఉదయం 4 గంటలకు స్వామి సమాధి**









**మందిరం చుట్టూ ప్రదక్షిణలు చేస్తారు**. ఒక ఆదివారం ఉదయం నిద్ర లేచినా మందిరంలో ప్రదక్షిణలు చేయనీయకుండా గేట్లు వేసి ఉంటారని పడుకునే ఉన్నారు. ఆయనకు కలలో తిరుపతయ్య గారు కనపడి ఆయనతో టైం అయ్యింది. వెళ్లి ప్రదక్షిణలు చేయండి అని చెపుతున్నాడు. దానికి ప్రత్యుత్తరంగా నాగేశ్వరరావుగారు ఇవాళ ఆదివారం. గేట్లు వేసుంటాయి అని చెప్పారు. అంతలోనే సార్ శ్రీ సాయి మాస్టర్ నిలయం లోపల నుండి వస్తూ నాగేశ్వరరావుగారితో **"ఏం అక్కడ చెయ్యలేకపోతే ఇక్కడ చేయొచ్చు కదా!" అని సార్ సమాధిని చూపెట్టారు**. నాగేశ్వరరావుగారు వెంటనే లేచి సార్ సమాధికి ప్రదక్షిణలు చేసారు. ఈ లీల ద్వారా సార్ అందరి హృదయాలలో ఉండి వారు చేసే పనులు సాక్షిగా చూస్తున్నారని, ఏదైనా తప్పు చేయబోతుంటే అదీ ముఖ్యంగా ఒప్పుకున్న పని చేయకపోతే సరి దిద్దుతున్నారు. అంతేగాకుండా **స్వామి సమాధి దగ్గర ప్రదక్షిణలు చేయలేకపోతే తమ సమాధికి చేయమని చెప్పటం ద్వారా మనకు సార్ సమాధిస్వామి సమాధి వంటి పవిత్ర ప్రదేశమని తెలిపి, ఆ సన్నిధిని తగు శ్రద్ధ తో మన సాధనల ద్వారాసద్వినియోగం చేసుకోమంటున్నారు.**

సార్ తమ దగ్గర ఉన్న భక్తులను ప్రోత్సహించి మహనీయుల లీలలను సేకరింపచేసి ముద్రించేవారు. ముద్రించే ముందర సార్ గ్రంధస్థం

చేసి ఎలా వ్రాయాలి, ఏ విషయాలను ఎక్కువ ప్రస్తావించాలి అనేది చెపుతూ ప్రూఫ్ రీడింగ్ చేస్తారు. శ్రీ శ్రీ శ్రీ దర్గాస్వామి భక్తుల లీలలను ప్రసాద్ చేత సార్ సంకలనం చేయించారు. రెండవ ముద్రణకు ముందరే సార్ మహా సమాధి చెందారు. ముద్రణకై శ్రీ దర్గాస్వామి ఆశీస్సులు కోసం పెడుతున్నానని ప్రసాద్ వేణు గోపాల్ గారికి చెపితే ఆయన “ఒక కాపీ పుస్తక రూపంలో ప్రింట్ చేయించి స్వామి ఆశీస్సులు తీసుకో” మన్నారు. ఆ రోజు రాత్రి ప్రసాద్ కి కల: సార్ వారింటి పెరట్లో ఉన్నారు. ప్రసాద్ ఏదో పని మీద ఇంటి ముందరకు వస్తూ “అరెరే సార్ కి ప్రూఫ్ రీడింగ్ చేయమని బుక్ ఇస్తే బాగుంటుందని, వెళ్లి బుక్ ఇచ్చాడు”. తర్వాత రోజు ఉదయం నిద్ర లేచిన తర్వాత స్ఫురించినది ఏమిటయ్యా అంటే ప్రతిసారి సార్ అనుమతి, ఆశీస్సులకై ఒక కాపీ ప్రూఫ్ రీడింగ్ కు మొదట ఇవ్వటం అలవాటు. కానీ ప్రసాద్ సార్ సమాధి అయ్యారు అనే స్ఫురణలో ఉన్నాడు (అనుకుంటున్నాడు). కానీ ఆయన నిత్యసత్యులనే విషయం మరచిపోయినా సార్ అనంత కరుణతో గుర్తు చేసారు. ప్రసాద్ అలానే ఒక కాపీ సార్ సమాధి దగ్గర పెట్టి విన్నవించాడు. సార్ దయ వలన దర్గాస్వామి ఆశీస్సులుకూడా లభించి ఆ గ్రంథం ముద్రితమైనది. కొసమెరుపు ఏమిటంటే దర్గాస్వామి కొన్ని రోజులు పాటు ఆ గ్రంధాన్ని ప్రతిరోజూ తమ సన్నిధిలో కొంతసేపు ఉన్న

భక్తుల చేత చదివించి వినిపించుకున్నారు, ఆరీతి తమ విశేష ఆశీస్సులు ఇచ్చారు.

జగదీశ్ గారు, మద్రాసు, ఇలా చెపుతున్నారు: 2018లో స్కూల్ వార్షికోత్సవానికి వచ్చినప్పుడు అందరూ ఉండమన్నా మా పాపకు స్కూల్ వర్క్ ఉందని రాత్రి _ బయలుదేరి చెన్నైకి కారులో వెళ్తున్నాము. అప్పటికే కారు బ్యాటరీ వీక్ గా ఉండటం వల్ల start చేయటానికి తోయవలసి వచ్చింది. అందుకు ఒకసారి స్టార్ట్ అయ్యాక మరల ఆపకుండా నడుపుతున్నాను. సుమారు 80 కిలోమీటర్ల తర్వాత టీ త్రాగుదామని కారుని ఇంజను ఆపకుండా పక్కకు నిలిపాను. టీ త్రాగి వచ్చి చూస్తే కారు వెనుక కుడి వైపున డోర్ లాక్ అవ్వకుండా ఉండటమేగాక, ఎవరో అదృశ్యంగా పట్టుకున్నట్లు పట్టి ఉంది. ఆ డోర్ కి ఆనుకుని మా పెద్ద పాప నిద్ర పోతోంది. 90 కిలోమీటర్ల స్పీడ్ తో వెళ్ళుతున్నా, స్పీడ్ బ్రేకర్ లు ఎన్ని వచ్చినా, టర్నింగ్ లు ఎన్ని తిప్పి నా డోర్ రాకపోవటం, మా పాపకు ఏ గండం లేకుండా చేసిన సార్ కి, స్వామికి ఏమి ఇచ్చినా వారి ఋణం తీర్చుకోలేము.

పొత్తూరి వెంకటేశ్వరరావు గారు సార్ దగ్గర చీట్లు పెట్టి ఆ ఆజ్ఞల ప్రకారం ఇల్లు కట్టిస్తున్నారు. చాలా రోజుల పాటు అనుకున్న విధంగా


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

కట్టుబడి జరగట్లేదు. దాన్ని చూసి వెంకటేశ్వరరావు సార్ పఠం దగ్గర 'ఏమిటి సార్! మీరు చెప్పినట్లు చేయిస్తుంటే కూడా పని సరిగ్గా జరగట్లేదు' అని వాపోయాడు. తర్వాత సోమవారం వస్తామన్న బేలుదారు శుక్రవారం వచ్చి ఆదివారం కూడా పనిచేస్తూ ఒక వారం లోపల అంతకు ముందు జరగని పని కూడా అయిపోయింది. దానితో సార్ నిత్య సత్యులు అని వెంకటేశ్వర రావుకు ధృడపడింది.

శ్రీ సార్ స్మృతిమాత్ర ప్రసన్నులు, స్మృతి రహిత ప్రసన్నులు కూడా అని ఈ లీల తెలుపుతోంది. జి. రవి, తిరుపతి, ఒక సందర్భంలో అప్పటి పరిస్థితులు మానసికంగా కష్టం గా తోచి మనసులో భగవంతుని అండ ఉండే ఇలా జరుగుతొందా? లేకనా కర్మ వల్ల భగవంతుని అనుగ్రహానికి దూరంగా వెళ్లి పోతున్నానా ? అనుకున్నాడు. ఆరోజు రాత్రి శ్రీ సార్ స్వప్నలో సార్ కనపడికష్టాలు వస్తుంటే భగవంతుని అనుగ్రహం ఉన్నట్లా ? లేనట్లా? అని అడిగారు. రవి "కష్టాలు భగవంతుని అనుగ్రహానికి గుర్తు" అన్నాడు. శ్రీ సార్ అధ్రుశ్యులు అయ్యారు. ఇలా శ్రీ సార్ తో అనుబంధం గల వారికీ శ్రీ సార్ ను ఉద్దేశించి ప్రార్థించినా, లేకున్నావారి కి తగు అనుభవం ఇచ్చి సందేహం తీర్చడం లో వారి దయ, ప్రేమ గుర్తించగలము.

శ్రీ సార్ లెటర్ ల ద్వారానూ, తన సన్నిధి ప్రసాదించి తగు సమయంలో తగిన ఆదేశం ఇవ్వటం సాయి శివకు శ్రీ సార్ భౌతికంగా ఉన్నప్పుడు బాగా అనుభవం. ఈ మధ్య కాలంలో సాయి శివకు వచ్చిన స్వప్న సందేశం శ్రీ సార్ భోధనా దక్షతను, మనను అప్రమర్తులై శుమార్గంలో నడిపించే రీతి లో ఇప్పటికి ఏమాత్రం కొదవ లేదని తెలుపుతోంది. సాయి శివ కలలోఒక రోజు తను శ్రీ సార్ వద్దకు గొలగమూడిపెళ్ళాడు. సార్ కుర్చీలో కూర్చొని ఉన్నారు. శివను రమ్మని కూర్చోమని చెప్పారు. శివతోఇంక T.V. చూడవద్దు అని చెప్పి ఒక పుస్తకం తెప్పించి అందులో “ఇంక T. V చూడను” అని వ్రాయించారు. తరువాత ఒక శ్లోకం కూడా వ్రాయించారు. శివ తనకు అంతగా చూడాలని ఉన్నా, లేకున్నా అప్పుడప్పుడు T.V సీరియల్స్ అవి చూడటం casual గా జరుగుతోంది. శ్రీ సార్ మనం ఆదమరచిన క్షణాలను, లోపాలను గుర్తింప చేసి, తోడుండి ఎప్పటిలానే స్మృతి రహిత ప్రసన్నులుగా సరి చేస్తున్నారని గుర్తించాడు. ఇదివరలో “శ్రీ నాంపల్లిబాబాగారు స్వప్న దర్శనం ఇచ్చినప్పుడు, శివ తనకు ఏ మహాత్ములూ భౌతిక దర్శనం ఇవ్వలేదని అనుకుంటే, మరురోజే శ్రీ సార్ లెటర్ లో “మహాత్ముల స్వప్న దర్శనం, భౌతిక దర్శనంతో సమానమే” అన్న సందేశంతో లెటర్ రావటం శివకు గుర్తు వచ్చింది.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

శ్రీ సార్ మనకు నియమపాలన చేయించడంలో ఎన్ని మార్గాలు అవలంబిస్తారో ఈ క్రింది అనుభవం కూడా తెలుపుతోంది. ఒక సమయంలో సాయి అపుడపుడుఇంటర్నెట్ చూస్తూ సమయం వ్యర్థం అవుతోంది అని ఒక“వారం రోజులు ఇంటర్నెట్ జోలికి పోనని నియమము పెట్టుకున్నాడు.” మూడు రోజులు అయ్యాక పాలు మారి మరల ఇంటర్నెట్ లో ఏవో చూడటంతో కాలం వ్యర్థం చేయటమే కాక పెట్టుకున్న నియమం ప్రక్కకు తోసి వేసాడు. పైగా సార్ ఉన్నప్పుడైతే హెచ్చరించేవారు, సార్ సన్నిధి తో నో,అనారోగ్యం పెట్టి అయినా బయట పడవేసే వారు. ఇప్పుడు ఎలా బయట పడేది ? అనుకున్నాడు. మరో రెండు మూడు రోజులలో తనకుకొంతఅనారోగ్యం రావటం, ఆ అనారోగ్యం తను పెట్టుకున్న నియమం, ఉల్లంగించడం (శ్రీ సార్ కు ఇచ్చిన మాట తప్పిటం)వల్లనే నని శ్రీ సార్ గుర్తింపు కలుగ చేసారు. శ్రీ సార్ కు క్షమార్పణ చెప్పు కున్నాక మరలరెండు, మూడు రోజులలో ఆరోగ్యం చేకూరింది. సార్ భౌతికంగా ఉండగా తనను నియమ పాలన చేయించుటకు మొండి ఎద్దుల సేద్యం ఉదాహరణ చెబుతూ అవసరమైన సమయాలలో అలానే చేయించేవారు. ఇప్పటికి అంత స్పష్టంగా నడిపిస్తూ మనను ఉద్ధరిస్తున్న సార్ నిత్యసత్యులు.









**సార్ అప్పుడూ, ఇప్పుడూ, ఎప్పుడూ మన వెన్నంటే ఉన్నారని, మన తప్పులు సరిదిద్దుతూ ఉంటారని తెలిపే ఒక సంఘటన:** శ్రీ రామకృష్ణ భట్టు ఇలా చెబుతున్నారు: 2018 ఫిబ్రవరిలో సార్ వ్రాసిన లెటర్స్ 3 పేజీలు నగేష్ నాకు ఇచ్చి టైపు చేసిపెట్టమన్నాడు. నేను ఒప్పుకుని చెప్పిన తేది తర్వాత కూడా ఆ పని పూర్తి చేయలేదు. ఆ రోజు రాత్రి కలలో నా సగం మీసం తీసేసినట్లున్న నా ముఖం అద్దంలో రెండు సార్లు చూపించారు. దాంతో సార్ చేసిన హెచ్చరిక అర్థమై, మరురోజు వెంటనే ఆ టైపింగ్ పని పూర్తి చేసి పంపించాను.

శ్రీ రామకృష్ణ బట్టు దాదాపు 6 సంవత్సరముల నుండి సినిమా ధియేటర్ కి వెళ్ళలేదు. 2019 లో వాళ్ళ అమ్మగారు చెన్నైలో ఉంటే ఆమెకు మనోరంజకంగా ఉంటుంది కదా సినిమాకి వెళ్ళదామనుకున్నాడు. అందుకని పర్మిషన్ కోసం అమ్మగారికి (సార్ ధర్మపత్ని) చెపితే వెంటనే అమ్మగారు “ఈయన మమ్మల్ని సినిమా ధియేటర్ లో దించి సినిమా అయిన తర్వాత వచ్చి తీసుకు వచ్చేవారు” అని చెప్పారు. బట్టు పర్మిషన్ రాలేదని disappoint అయ్యాడు. కొన్ని వారల తర్వాత మే 2019లో సార్ దగ్గర చీట్లు పెడితే సార్ సినిమాకు వెళ్ళవద్దని చెప్పారు. బట్టుకు సినిమా ధియేటర్ కు వెళ్లకూడదని

పట్టుదల పెరిగింది. పైగా అమ్మగారి మాట, సార్ మాట ఒక్కటే అని విశ్వాసం దృడపడింది.

బట్టు వాళ్ళ పిల్లకు 4 సంవత్సరాలు. అన్నం తిన్న తర్వాత ఐస్ క్రీం తినటం అలవాటు. ఐస్ క్రీం ఇవ్వకపోతే ఏడుస్తుంది. విసిగిస్తుంది. ఒకరోజు రాత్రి బట్టు, వాళ్ళ పిల్ల బయట నుండి ఐస్ క్రీం తీసుకు వచ్చారు. అన్నం తిన్న తర్వాత ఐస్ క్రీం తినాలని ఆలోచన. ఇంటికి రాగానే refrigerator లో పెట్టారు. బట్టు భార్య బట్టుతో ‘ఎందుకు తీసుకు వచ్చారు. దానికి జలుబు చేస్తుంది’ అని చెప్పేసరికి బట్టు ‘ఎందుకు తీసుకు వచ్చాము, పిల్లకి ఏమైనా అయితే బాగుండదు కదా’ అని అనుకుంటూ సార్ ని మనస్సులో తలచుకుంటూ ‘సార్! మీరు సర్వజ్ఞులు, సర్వవ్యాపకులు. మేము చేసే ప్రతి పని చూస్తున్నారు కదా అలా అయితే పిల్ల ఐస్ క్రీం అడగకుండా మరిపించ గలరా?’ అని అనుకుంటూ అయినా ఇంత చిన్న విషయాలు సార్ కి చెప్పకూడదు అనుకున్నాడు. అన్నం తిన్న తర్వాత refrigerator ముందరే కూర్చుని తినే పిల్ల ఆటల్లో పడి ఐస్ క్రీం విషయం మరిచిపోయింది. ఆ చిన్న సంఘటనతో సార్ నిరంతరం మనం చేస్తున్న పనులు, ప్రార్ధనలు చూస్తూ మనకు శ్రేయస్కరమైనది చేస్తున్నారనే నమ్మకం దృఢపడింది.



శ్రీ షిర్డీ సాయిబాబా



శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

చిత్తరంజన్ గారు హైదరాబాద్ లో నాంపల్లిబాబా గారి దర్శనం చేసుకుంటూ ఉండేవారు. తన స్నేహితుడు రామకృష్ణ ద్వారా గొలగమూడిలో శ్రీ వెంకయ్యస్వామి, సార్ లా దర్శనం చేసుకున్నారు. సార్ వ్రాసిన గ్రంధాలు తీసుకుని చదువుకుంటుండే వారు. సార్ సమాధి అయిన తర్వాత సార్ లీలలు కల "శ్రమతో సేవ – సేవతో కైవల్యం" అనే గ్రంధాన్ని నాంపల్లి బాబా సమాధి పూజారి అప్పారావు గారు ఇచ్చారు. ఒకరోజు హైదరాబాద్ నుండి ఇండోర్ కు ఇండిగో flight లో వెళుతూ మనస్సులో నా ప్రక్కనున్న సీట్ లో ఎవరూ కూర్చోకూడదు. సాయిబాబాను కూర్చో పెడతాను. మనస్సులో అనుకున్నట్టే నా ప్రక్కనున్న సీట్ లో ఎవరూ కూర్చోలేదు. ఆ ప్రయాణంలో "శ్రమతో సేవ – సేవతో కైవల్యం" గ్రంథం పారాయణ చేశాను. కొన్ని రోజులకు సార్ ఇప్పుడు లేరు కదా అనుకుంటే ఆనాటి రాత్రి నా కలలో "ఒక ఇంట్లో మధ్య సార్ ఇటుకరంగు షర్టు, గళ్ళ లుంగీ, గడ్డంతో కూర్చుని ఉన్నారు. సార్ ముఖం pleasing గా ఉంది". తర్వాత రోజు నుండి చిత్తరంజన్ మనస్సు ప్రశాంతంగా ఉంది.

**గురుభక్తి లో స్థిరమైన శ్రీ సార్ పొందిన స్థితిని ప్రకటం చేసే అరుదైన సంఘటన: శ్రీ సార్ మృత్యువు పై ఘన విజయం**


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

శ్రీ వెంకయ్య స్వామి సన్నిధిలో 40 రోజులు గడపాలి అనుకొనిశ్రీ భరద్వాజ మాష్టారి ప్రత్యక్ష భక్తులైనశ్రీ చింతా లక్ష్మి నారాయణ గారు (హైదరాబాద్), వారి ధర్మ పత్ని చింతా లక్ష్మి గార్లు గొలగమూడి లో సార్ సమాధి మందిరం దగ్గరలో 2018 డిసెంబర్ చివరి వారం నుండి ఉంటున్నారు. శ్రీ సార్ సమాధిని రోజు దర్శించుకోవటం, సమాధికి ప్రదక్షిణలు చేయటం వారి నిత్య విధిలో భాగంగా ఈ 40 రోజులు చేస్తున్నారు. శ్రీ సార్ గురు పాదుకా (సామూహిక)పూజ డిసెంబర్ 30 వ తేదిన చేసుకోవటం లో కూడా వారు పాలు పంచుకొన్నారు. ఆ పూజలో సార్ పాదుకలకు, సార్ భౌతికంగా ఉన్నప్పుడుధరించిన రబ్బరు చెప్పులకు కూడా పూజ చేయటం శ్రీ చింతా లక్ష్మిగారు చూచి, వారికి సార్ తో గల చనువు వల్ల, శ్రీ భరద్వాజ మాస్టారనివారుసేవిమ్ముచుకొనేటప్పుడు సార్ కూడా వారి సహ భక్తులు గా, గురుబంధువులుగా గల పరిచయం వల్ల వీళ్ళకు పిచ్చా! ఏమిటి? రబ్బరు చెప్పులు తెచ్చి సమాధి మీద పెట్టారు అనుకున్నారు. వారికిశ్రీ సార్ పై కూడా గల గౌరవం, గురుభావంతో ప్రదక్షిణలు రోజు చేస్తున్నారు. 2019 జనవరి8 వ తారికున (మంగళవారం) వారు ప్రదక్షిణ చేస్తుంటే ఉన్నట్టుంది శ్రీ సార్ వారి ఇంటి వైపు నుండి సమాధి వద్దకు వస్తూ బావి దగ్గర నిలుచుని భౌతికంగా మద్యాహ్నం అప్పుడు కనబడ్డారు. మరల

తొంగి చూసినా సార్ భౌతికం గా వస్తున్నారు. అంతలోనే మరో సెకనులో అదృశ్యమైనారు. ఏదో నా భ్రమ ఏమో అని ఆ రోజు ఎవరికీ చెప్పలేదు. మరల 2019 జనవరి 10 వ తారికు(గురువారం) రోజు స్పష్టంగా భౌతిక దర్శనం ప్రసాదించారు. మరల ఒక సెకను వ్యవధిలో కనపడి తరువాత అదృశ్యమైనారు. ఈరీతి వారికి ఆశీస్సులు ఇవ్వటమే కాక **మనందరికి "ఒళ్ళు దగ్గర పెట్టు కొని"మరింత శ్రద్ధతో వారి పై గురు భక్తి నిలుపుకోమని ఆచరణతో వారిని మెప్పిస్తే వారు ఎప్పటివలెనే మనను ప్రేమగా నడిపించుటకు సిద్ధమని తెలుపుతున్నారు**.

పరంధామయ్య సార్ సమాధి మందిరంలో పూజారిగా ఉంటున్న రోజులలో ఒకరోజు సాయంత్రం శ్రీ వెంకయ్యస్వామి భజన మందిరంలో భజన చేస్తున్నాడు. సార్ భజన మందిరం ద్వారం దగ్గర పరంధామయ్యకు కనపడ్డారు. వెంటడే సయం ఆరతి 6:15 కి ఉంది కదా, మర్చిపోయనే సార్ గుర్తు చేసారు అని పరంధామయ్య సార్ సమాధికి ఆరతి ఇచ్చాడు.

## సమాధి అనంతరం సార్ అమ్మగారికి తోడు నీడగా నడుపు సన్నివేశాలు:

సార్ సమాధి అనంతరం అమ్మగారికి వచ్చిన ఎన్నో కలలతో సార్ అనుక్షణం అమ్మ గారితో నూ, మనందరితోనూ ఉన్నారని, వారు

మనం చేసేవి చూస్తూ, మనను నడిపిస్తూ ఉంటారని తెలుపుతున్నాయి. సార్ సమాధి అయిన రెండవరోజు అమ్మగారి స్వప్నంలో ఒకరు కనపడి సార్ సాయి మాస్టర్ నిలయం వద్ద ఉన్నారని రమ్మంటున్నారని చెప్పారు. అమ్మ గారు అయన ఇంకెక్కడ చాటుకు వెళ్లిపోయరంటే లేదు రమ్మంటున్నారని తీసుకువెళ్ళారు. అచ్చట సార్ అందరికీ పనులు చెప్పి చేయిస్తున్నారు. అమ్మగారికి కూడా పని చెప్పితే అమ్మగారు చేసారు. తరువాత అమ్మ గారు సార్ ని ఇంటికి రమ్మంటే సార్ "నాకు ఇచ్చటే బాగుంది , ఇక్కడే ఉంటానన్నారు". భయం వేయదా అని అమ్మగారు అడిగితే అంటే నాకు భయమమీ లేదన్నారు. సార్ సమాధిలో ఇప్పటికీ, ఎప్పటికీ ఉంటారని అమ్మగారికీ, మనందరికీ తెలపటం కదా!

సమాధి అయిన కొద్దిరోజులకు ఒకసారి అమ్మగారు రాత్రి 10:30 నుండి 11:00 ఇటలకు అన్నం పెట్టి, బాబాకు దీపారాధన చేసి శేషయ్య కు పెట్టి అమ్మగారు మరలా ఛాము అనుకుని ఏమీ చేయలనిపించక బాధగా కుర్చీలో పడుకుంటే సార్ కలలో కనపడి “ఎందుకు ఏడ్చేది? నీవేడుస్తుంటే నేనేం చేసేది? నేను యాడికి పోయాను. వచ్చేసాను” అని మంచంలో పడుకున్నారు. అమ్మగారిని పిలిచి కాలునొప్పి ఎలా ఉందని అడిగి ఒకసారి నొక్కి చూసి, దేవుడికి పెట్టావు కదా! ఇడ్లీ తినేసి

పడుకోమని చెప్పారు. మెలకువ వచ్చేసరికి ఇడ్లీ తినలేదని అచ్చటి ఉందని గుర్తొచ్చింది. ఇలా మనం చేసే ప్రతి పని చూస్తూ భగవంతునికి చేసే దానిని ప్రోత్సహిస్తూ అమ్మగారి చింతను ఇది వరలాగే తొలగిస్తూ ఉన్నారు.

మరో సారి అమ్మ గారి కమ్మలు పోయాయి. పడుకున్నప్పుడు పడిపోయి ఉంటాయనుకున్నారు. వెతికినా దొరకలేదు. చివరకు సార్ కు విన్నవించుకుంటే మరురోజు ఉదయం వంటిట్లో కనపడ్డాయి. ఇప్పటికి సార్ సాంగత్య, మధుర స్మృతులను తలచుకుంటూ అమ్మ గారు కండ్లు చెమరుస్తుండటం అమ్మగారికీ, సార్ కు గల అనుబంధాలను తెలుపగా వారి ఆదర్శ జీవితాలు మనకు చక్కటి మార్గదర్శకాలు.

ఈ లీలలు బట్టి సార్ అన్నివేళలా అన్నిటినీ గమనిస్తున్నారనీ, అంతేగాకుండా మనల్ని సరైన మార్గంలో నడిపిస్తున్నారని తెలుస్తోంది! శ్రీ **సార్ నిత్యసత్యులు**.



శ్రీ షిర్డీ సాయిబాబా



శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

# సార్ భక్తుల డైరీ

**సాయి శివ డైరీ నుండి సర్ తో గొలగమూడి విశేషాలు:**

శ్రీ సార్ క్రమంగా నాలో లేని మంచి గుణాలు అన్ని ఒక్కొక్క దాన్ని తెలిపి దాని గురించి వివరించి మనసులో హత్తుకునే లా చేసి , చేయిస్తున్నారు. ఉదాహరణకు:

ఇది వరలో గొలగమూడి వెళ్ళినా ఏదో పారాయణ చేస్తే చేసి, గుళ్ళో ఉండి, ప్రదిక్షణలు చేస్తూ, సత్సంగం మాత్రం వింటూ ఇలాగే ఉండేది. ఎప్పుడు సార్ సేవ చేస్తే ఆయన మన బలహీనతలు పోగొడతారు అని సార్ చెప్పేవారు. కాని శ్రీ సార్ పని చెప్పడం, చేయటం ఇలా ఉండేది కాదు. అలా చేయాలని కుడా తెలియదు. Btech final year లో (3rd year సెలవలలో అనుకుంటా) Bangalore వెళ్లినప్పడు బయట స్వీట్ తినడం, లోపలి జేబులో జాగ్రత్తగా పెట్టుకున్న డబ్బులు పోవడం, కలలో హెచ్చరించడం- సార్ కు అన్నయ్య అది చెప్పడం- జరిగింది. సార్ నాతో "(దుర్గుణాలు / బలహీనతలు పోగొట్టుకోడానికి మనం స్వామి/సాయి) సేవ చేసుకోవాలి. నేను ఎప్పుడూ మాస్టారు వద్దకు వెళ్ళినా రెడీ గా ఏదో ఒక పని ఉండేది. అది చేసుకుంటూ ఉండేవాడిని. సత్సంగం వినేవాడిని కాదు. కాని చాలా మంది వింటూ,


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

ప్రశ్నలు వేస్తూ వెళ్లి మళ్ళీ టీ బంకులలో ఆయన వద్దని చెప్పినవి చేసేవారు. అలా సేవ చేసుకుంటూ ఉండే వాడిని అన్నారు." "నన్ను వారానికి ఒక్క రోజయిన, ఇంకా వీలయితే రెండు రోజులు కూడా అక్కడ సత్య సాయిబాబా గారి వద్ద (హాస్పిటల్ లో నైన లేక ఆశ్రమంలో నైనా) సేవ చేయమని, నా  బలహీనత ఆయనే తొలగిస్తారు. మనం ఎంత తంటాలు పడినా అవదు అని చెప్పారు".

అది విని ఇంక ఈ సారి ఎప్పుడు గొలగమూడి వెళ్ళినా (సార్) సేవ చేసుకోవాలి. అని అను కున్నాను. అలా మనసులో ఆయనే కలిగించారు. ఈసారి గొలగమూడి వెళ్ళగానే మొదట సార్ తో " సార్ నెల్లూరులో ఏమైనా పనుందా అని అడగాలి అనుకున్నా. సార్ అప్పుడప్పుడూ నెల్లూరు వెళ్ళాల్సి ఉంటే మనిషి చిక్కలేదు, తరువాత స్వామి ఫలానా వాళ్ళను పంపించారు అని చెప్పేవారు కదా అని.

తరువాత అన్నయ్య ఒడుగు అప్పుడు గొలగమూడి వెళ్లి, తరువాత వెళ్ళడం అదే. నేను కాళ్ళు కడుకుంటునాన్ను. మనస్సు లోపల అదే అనుకున్నాను. ఈ లోపుసార్ వెనగ్గా వచ్చారు. నేను చూడగానే సారే నెల్లూరు వెళ్తున్నావా? అన్నారు". అమ్మ లేదండి అంది. నేను ఆశ్చర్యంలో సార్ పనేమైన ఉందా? అన్నాను. సార్

నవ్వుతూ “కనిపెట్టేసావయ్య ఇంజనీరు తెలివితో అన్నారు. అప్పుడు కొన్ని పనులు చెప్పారు.

ఆ విధంగా నాకు బలహీనతలు ఎలా తొలగడానికి మర్గోమో తెలేయపరచి, దానిపై శ్రద్ధ కలిగించి, ముందు మనసులో మార్పు తెచ్చి మరలా వారే అప్పటి నుండి సేవ ఇస్తూ ఉండడం ఎంత ఆశ్చర్యం . మళ్ళీ సర్వ సాధారణంగా ఉంటూ అన్నీ చేస్తూ ఎదురుకుండా విష్ణు మూర్తి నడయాడుతూ, జోకులు వేస్తూ ప్రేమతో ఉండడం ఎన్ని జన్మలకయినా లభ్యమవుతుందా.

నా హీన సంస్కారాల వలన నీ నుండి దూరం మాత్రం అవకుండా చేయి ప్రభు!



శ్రీ షిర్డీ సాయిబాబా



శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

| | | | |
|---|---|---|---|
| 1 | అవధూత లీల – (భగవాన్ శ్రీ వెంకయ్యస్వామి వారి జీవిత చరిత్ర) | 40 | రూ॥ |
| 2 | అవధూత లీల (ఇంగ్లీషు) Avadhuta Leela in English | 30 | రూ॥ |
| 3 | అవధూత లీల (తమిళం) Avadhuta Leela in Tamil | 50 | రూ॥ |
| 4 | అవధూత బోధామృతం - శ్రీ స్వామివారి బోధలు | 15 | రూ॥ |
| 5 | శ్రీ స్వామి సన్నిధి – శ్రీ స్వామి వారితో వారి సేవకుల అనుభవాలు | 15 | రూ॥ |
| 6 | భగవాన్ శ్రీ వెంకయ్యస్వామి (ఇంగ్లీషు, చిన్నది) Bhagavan Sri Venkayya Swami(small) | 5 | రూ॥ |
| 7 | శ్రీ వెంకయ్యస్వామి (తమిళం, చిన్నది) Sri Venkayya Swami in Tamil (Small Book) | 5 | రూ॥ |
| 8 | గురుసన్నిధి | 7 | రూ॥ |
| 9 | చూచి నేర్చుకో | 8 | రూ॥ |
| 10 | శ్రీ మాస్టారుగారి బోధామృతం (నాకు తెలిసిన మాస్టారు(1,2భాగములు)-శ్రీ మాస్టారి మంచిమాట) | 40 | రూ॥ |
| 11 | శ్రీ ధునివాలాదాదా చరిత్ర | 15 | రూ॥ |
| 12 | శ్రీ శివనేశన్ స్వామీజీ దివ్యచరితము | 12 | రూ॥ |
| 13 | శ్రీ బూర్లె రంగన్నబాబుగారి దివ్యచరితము | 8 | రూ॥ |
| 14 | శ్రీమాధవదాసుగారి దివ్యచరిత్ర | 4 | రూ॥ |
| 15 | శ్రీ పూండి స్వామి వారి దివ్యచరిత్ర | 15 | రూ॥ |
| 16 | శ్రీ యుత్ర దర్గాస్వామి వారి దివ్యచరిత్ర | 5 | రూ॥ |
| 17 | శ్రీ నరోపా గారి జీవిత చరిత్ర | 2 | రూ॥ |
| 18 | వార్తాలాపము | 150 | రూ॥ |
| 19 | దైవం మానుష రూపేణ (దర్గాస్వామి చరిత్ర) | 30 | రూ॥ |
| 20 | శ్రీ నాంపల్లిబాబా గారి దివ్యలీలలు | 7 | రూ॥ |
| 21 | శ్రీ వెంకయ్యస్వామి అరతులు | 5 | రూ॥ |
| 22. | శ్రీ శ్రీ శ్రీ నల్ల మస్తాన్‌బాబా గారి దివ్యలీలలు | 4 | రూ॥ |

## 1 రూపాయి పుస్తకములు

1. శ్రీ వెంకయ్యస్వామి పూజ
2. శ్రీ స్వామివారి భజన పాటలు
3. నమ్మలేని నచ్చి సత్యాలు
4. నలుగురివారికి సొమ్ము - నమ్మకుంటే దుమ్ము
5. స్మృతిమాత్ర ప్రసన్నాయ నమః
6. స్మృతి రహిత ప్రసన్నాయ నమః
7. సర్వ సమర్థుడు
8. వెన్నెలపూలు – శ్రీ వెంకయ్యస్వామి దివ్యత్వం
9. దివ్యలీలలు
10. బోధ యజ్ఞాయనమః
11. ధర్మమూర్తి
12. పిలిచిన పలికే దైవం
13. శ్రీ స్వామికృప
14. మౌనబోధ
15. నాళ్ళు వుండేదాన్ని ఇక్కే కదయ్యా మనసుండేది
16. స్వామి అనుగ్రహము
17. మాస్టరుగారి సత్సంగము
18. అమృత వాక్కులు
19. మృత్యువుపై భువన విజయము
20. శ్రీ భరద్వాజగారితో భక్తుల అనుభవాలు
21. శుద్ధ చైతన్యమే తానైన పూజ్య శ్రీ భరద్వాజ మాస్టారు గారు
22. శ్రీ మాస్టరు చూపిన సాయి మార్గం
23. శ్రీ దర్గాస్వామి వారి చరిత్ర – 2వ భాగము
24. శివుని అక్క
25. శ్రీ మాయి అమ్మ
26. శ్రీ కృష్ణయ్య స్వామి దివ్య చరిత్ర